# మెడ్చల్ వారియర్స్ ట్రోఫీ -- 2026 ఘన విజయం: విజేతగా నిలిచిన 'డేర్ బుల్స్'

**ముఖ్య అతిథులుగా విచ్చేసిన డీసీసీ అధ్యక్షులు తోటకూర జంగయ్య యాదవ్, మాజీ ఎమ్మెల్యే మల్లిపెద్ది సుధీర్ రెడ్డి**






**వాస్తవ తెలంగాణ డైలీ న్యూస్** మేడ్చల్ లో నిర్వహించిన వారియర్స్ ట్రోఫీ 2026 టోర్నమెంట్‌లో అద్భుతమైన ప్రదర్శనతో చాంపియన్స్‌గా నిలిచిన "డేర్ బుల్స్" జట్టుకు హృదయపూర్వక అభినందనలు. ఈ విజయానికి కారణమైన కెప్టెన్, వైస్ కెప్టెన్ మరియు జట్టు సభ్యులందరి కృషి, పట్టుదల, సమన్వయం నిజంగా అభినందనీయం. మీ కష్టానికి ఈ విజయం సరైన గుర్తింపు. ? అలాగే రన్నర్స్‌గా నిలిచిన "ఆల్ఫా టీమ్" కు కూడా హృదయపూర్వక అభినందనలు. మీరు టోర్నమెంట్ అంతా అద్భుతమైన ఆటతీరు ప్రదర్శించి ప్రేక్షకులను అలరించారు. మీ పోరాట స్ఫూర్తి ఎంతో ప్రశంసనీయం. ? మూడవ మరియు నాల్గవ స్థానాలు సాధించిన జట్లకు కూడా ప్రత్యేక అభినందనలు. మీ అందరి పాల్గొనడం వల్లే ఈ టోర్నమెంట్ మరింత ఉత్సాహభరితంగా, విజయవంతంగా జరిగింది. ??? ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసి యువతకు ప్రేరణనిచ్చిన ప్రముఖ నాయకులు శ్రీ తోటకూర జంగయ్య యాదవ్ గారు (ఐజజ అధ్యక్షులు, మెడ్చల్--మల్కాజ్గిరి జిల్లా), శ్రీ మల్లిపెద్ది సుధీర్ రెడ్డి గారు (మాజీ ఎమ్మెల్యే, మెడ్చల్), శ్రీ సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి గారు (మాజీ ఐజజ అధ్యక్షులు), రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీ నక్క ప్రభాకర్ గారు, అలాగే రాష్ట్ర లిక్కర్ కమిటీ ఇన్‌చార్జ్ మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీ వేముల నవీన్ రెడ్డి గారు గార్లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. వారి ఆశీస్సులు మరియు మార్గదర్శకత్వం యువతకు గొప్ప ప్రేరణగా నిలిచాయి. అదేవిధంగా ఈ కార్యక్రమానికి విచ్చేసి తమ మద్దతు తెలిపిన శ్రీ వేముల శ్రీనివాస్ రెడ్డి గారు (మెడ్చల్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు), రమణ రెడ్డి (మెడ్చల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు), వర్ధా రెడ్డి , బాల మల్లేష్ , రవి మాధవ్ , మాజీ కౌన్సిలర్ చాపా రాజు , సత్యనారాయణ (గ్రా మార్కెట్), శివ శంకర్ (మార్కెట్ డైరెక్టర్), రేగు రాజు మాజీ కౌన్సిలర్ మధుకర్ యాదవ్ , నరేందర్ , రవీందర్ రెడ్డి , కోద్దే మహేష్ , జే. దేవరాజ్ , స్వామి యాదవ్ , హరి కృష్ణ , రాఘవ రెడ్డి , చిన్న రెడ్డి , వంశీ , విష్ణు , కోటాస్ నరేందర్ , శ్రీకాంత్ , ప్రేమ్ దాస్ గారు, శ్రీకాంత్ యాదవ్ , మాజీ ఉప సర్పంచ్ రఘునాథ్ రెడ్డి , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గర్దాస్ నరేందర్ ,జి. శ్రీనివాస్ గౌడ్ , మాజీ ఉప సర్పంచ్ బొక్క రఘుపతి రెడ్డి , చంద్రయ్య , సంతోష్ , ఆర్. గోపాల్ రెడ్డి , శ్రీ టోంటా సీధాకర్ , శ్రీ రామకృష్ణ , శివ పన్నయ్య , సదానంద్ నరేందర్ , శ్రమల్లేష్ తదితర నాయకులందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు. వారి సమక్షం ఈ కార్యక్రమానికి మరింత గౌరవం మరియు విజయాన్ని అందించింది. ఈ టోర్నమెంట్‌ను విజయవంతం చేయడానికి కృషి చేసిన ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు, అంపైర్లు, స్కోరర్లు, వాలంటీర్లు మరియు సహకరించిన ప్రతి ఒక్కరికీ ప్రత్యేక ధన్యవాదాలు. అలాగే మైదానానికి విచ్చేసి ఆటగాళ్లను ఉత్సాహపరిచిన ప్రేక్షకులు మరియు క్రికెట్ అభిమానులందరికీ నా హృదయపూర్వక కృతజ్ఞతలు. మీ ప్రోత్సాహం యువతలో మరింత ఉత్సాహాన్ని నింపింది. ?? మెడ్చల్ వారియర్స్ ట్రోఫీ -- 2026 కేవలం ఒక టోర్నమెంట్ మాత్రమే కాదు, యువతలో స్నేహం, ఐక్యత, క్రీడా స్ఫూర్తి మరియు సమాజంలో కలిసికట్టుగా ముందుకు సాగాలనే భావనను పెంపొందించిన గొప్ప కార్యక్రమం. భవిష్యత్తులో కూడా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తూ యువతను ప్రోత్సహించేందుకు నేను ఎప్పుడూ సిద్ధంగా ఉంటాను. మరోసారి విజేతలందరికీ మరియు పాల్గొన్న ప్రతి జట్టుకూ హృదయపూర్వక అభినందనలు. చీర్ల రమేష్ వీ.సా. పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ మాజీ వైస్ చైర్మన్, మెడ్చల్ మున్సిపాలిటీ.

# మారుతీ నగర్ లోని సెంట్ పాల్స్ గ్రామర్ స్కూల్ లో సైన్స్ ఫేర్ కార్యక్రమం.. ముఖ్య అతిథిగా బొంతు శ్రీదేవి యాదవ్



**కాప్ర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్,/** విద్యా మారుతి నాగర్ కాలనీ సెంట్ పాల్స్ గ్రామర్ స్కూల్ లో సైన్స్ ఫేర్ కార్యక్రమం లో ముఖ్య అతిథిగా బొంతు శ్రీదేవి యాదవ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా విద్యార్థులు రూపొందించిన వివిధ సైన్స్ ప్రాజెక్టులను బొంతు శ్రీదేవి యాదవ్ ఆసక్తిగా పరిశీలించి, వారి ప్రతిభను అభినందించారు. విద్యార్థులు విజ్ఞాన శాస్త్రంపై ఆసక్తి పెంపొందించుకొని భవిష్యత్తులో శాస్త్ర సాంకేతిక రంగాల్లో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. ఇలాంటి సైన్స్ కార్యక్రమాలు విద్యార్థుల్లో సృజనాత్మకత, పరిశోధనా దృక్పథాన్ని పెంపొందిస్తాయని బొంతు శ్రీదేవి యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ రాజేష్, తబిత,కాలనీ వాసులు నరసింహ రెడ్డి,మలయ, విఠల్, చక్రి స్థానిక నాయకులు రాజు గౌడ్,పరశురాములు, ముత్యాలు, అలీ భాయ్, వెంకట్ గౌడ్,భాను,శివ గౌడ్,కృష్ణ,క్రాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పటేల్ గూడ ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే జిఎంఆర్




**అమీన్పూర్,వాస్తవ తెలంగాణ న్యూస్:** బీరంగూడ డివిజన్ పరిధిలోని పటేల్ గూడ బీహెచ్ఈఎల్ మెట్రో ఎంక్లేవ్ కాలనీలో శనివారం సాయంత్రం ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమానికి పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అల్లా కృపతో ప్రపంచంలో శాంతి నెలకొని.. ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అమీన్పూర్ మాజీ ఎంపీపీ దేవానందం, మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్, సీనియర్ నాయకులు ఇక్బాల్, శ్రీకాంత్, యునుస్, ముస్లిం మత పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

# బాల్యం లో ప్రీ,ప్లే స్కూల్స్ ముఖ్యం., మెరుగైన మెళుకువలో కాకతీయ స్కూల్ బెస్ట్.. అన్వేల్ డే ఫంక్షన్ లో చంద్రారెడ్డి...




**కీసర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా నాగారం జిహెచ్ఎంసి పరిధిలోని సత్యనారాయణ కాలనీ లో పల్లవి కిడ్స్ స్కూల్ అన్యువల్ డే మరియు చంద్రారెడ్డి మరియు గోపికృష్ణ కాలనీ లో కాకతీయ స్కూల్ అన్యువల్ డే ఫంక్షన్ లో నాగారం మాజీ చైర్మన్ చంద్రారెడ్డి మరియు మాజీ వైస్ చైర్మన్ మల్లేష్ యాదవ్ జవహర్ నగర్ ట్రాఫిక్ సిఐ శివశంకర్ తదితరులు పాల్గొన్నారు. చంద్రారెడ్డి మాట్లాడుతూ.. పిల్లలకు బాల్యం లోనే మంచి నడవడికను, విద్య విజ్ఞానానికి మొదటి మెట్టు అందించడం లో నాగారం పల్లవి ప్లే మరియు రాంపల్లి అల్ప బీట్స్ ప్రి కిడ్స్ డే కేర్ స్కూల్స్ ఎంతగానో దోహద పడతాయని అన్నారు.కాకతీయ స్కూల్ విద్యార్థులకు విద్యా విధానం లో మెరుగైన మెళుకువలు అందించడం లో కాకతీయ స్కూల్ ముందు వరసలో ఉంటుంది అని చంద్రారెడ్డి అన్నారు.

# బొమ్మ బొరుసు ఆడుతున్న 10 మంది పై కేసు నమోదు



**వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి (ఆంజనేయులు** )మెదక్ జిల్లా పాపన్నపేట్ మండలం పోడ్చన్‌పల్లి తండా సమీపంలో బొమ్మా బొరుసు ఆడుతున్న 10 మందిని పోలీసులు పట్టుకున్నారు. విశ్వసనీయ సమాచారం మేరకు అక్కడికి చేరుకున్న టాస్క్ ఫోర్స్ పోలీసులు తనిఖీలు నిర్వహించగా, కొంతమంది వ్యక్తులు జూదం ఆడుతున్నట్లు గుర్తించారు. వెంటనే వారిని అదుపులోకి తీసుకున్నారు.పట్టుబడిన వారిలో మదారి లింగం, జుకంటి బాబు,జిలకర సాయిలు,వడ్డే సాయిలు, బుచ్చం రాజు,షేక్ రఫీ,గోవింద్ ఆంజనేయులు,తాడేపు సంతోష్,బోడ వినోద్,కొమ్ముల అనిల్ ఉన్నారు.వారి వద్ద నుంచి ?20,040 నగదు,10 మొబైల్ ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.ఈ ఘటనపై పాపన్నపేట్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డి.వి.శ్రీనివాసరావు ఐపీఎస్ మాట్లాడుతూ,జూదాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.జూదం కారణంగా కుటుంబాలు ఆర్థికంగా నష్టపోవడంతో పాటు సమాజంలో చెడు ప్రభావం పడుతుందని తెలిపారు. జిల్లాలో ఎక్కడైనా జూదం నిర్వహిస్తున్నట్లు సమాచారం ఉంటే వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు తెలియజేయాలని ప్రజలను కోరారు.అక్రమ కార్యకలా పాలపై పోలీసులు కఠిన చర్యలు కొనసాగిస్తారని ఆయన పేర్కొన్నారు.0

# మానవత్వం చాటుకున్న మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మదేవేందర్ రెడ్డి




**వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి (ఆంజనేయులు** )తెలంగాణ రాష్ట్ర మాజీ డిప్యూటీ స్పీకర్,బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు యం.పద్మదేవేందర్ రెడ్డి మానవత్వం చాటుకున్నారు. శనివారం రామాయంపేటలో జరిగిన పెద్దమ్మ జాతర ఉత్సవాలలో పాల్గొని హైదరాబాద్‌కు తిరుగు ప్రయాణం అవుతుండగా శంకరంపేట్ (ఆర్) మండలం టీ మందాపూర్ రోడ్డుపై ద్విచక్ర వాహనంపై వెళ్తున్న వ్యక్తికి ఫిట్స్ వచ్చి రోడ్డుపై పడిపోయాడు.దీనిని గమనించిన మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మదేవేందర్ రెడ్డి వెంటనే తన కారు ఆపి ఆ వ్యక్తి వద్దకు వెళ్లి పరిస్థితిని పరిశీలించారు.తక్షణమే అతని కుటుంబ సభ్యులకు సమాచారం అందించగా, అక్కడికి చేరుకున్న కుటుంబ సభ్యులు బాధితుడిని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు.ఈ ఘటనలో పద్మదేవేందర్ రెడ్డి చూపిన చొరవకు అక్కడున్న పలువురు అభినందనలు తెలిపారు.

# డా. ఏఎస్ రావు నగర్‌లో బస్తీ దవాఖాన భవన విస్తరణ పనులు ఆరంభం..ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**ఉప్పల్ వాస్తవ తెలంగాణ న్యూస్,/** మేడ్చల్ జిల్లా డా. ఏఎస్ రావు నగర్‌లో ఉన్న బస్తీ దవాఖాన భవనం విస్తరణ పనులకు శంకుస్థాపన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉప్పల్ నియోజకవర్గ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హాజరై భవనం విస్తరణకు శంకుస్థాపన చేశారు. ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో బస్తీ దవాఖాన భవనాన్ని విస్తరించనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ విస్తరణ పనులు పూర్తయిన తరువాత మరింత మంది ప్రజలకు సౌకర్యవంతమైన వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు , బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఎస్ సోమశేఖర్ రెడ్డి , సి పీ ఐ నాయకులు బోస్ అలాగే డా. సత్యవతి కె ఈశ్వరయ్య (పి ఐ సి ఓ ఎస్ ఓ)డా. ఆర్ కృష్ణారావు ,తదితరులు పాల్గొన్నారు.

# కీసర సర్కిల్ లో ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక 99కార్యక్రమం.. డి సి వసంత..




**కీసర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/**కీసర సర్కిల్ లో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజులు కార్యక్రమంలో భాగంగా, 9వ రోజు, 14-03-2026న, సర్కిల్ పరిధిలో విద్యుత్ ఉప పరికరాలు సేకరణ ను కీసర సర్కిల్ లో డి సి వసంత అద్వర్యం లో నిర్వహించాడం జరిగింది.

# జనసేన పార్టీ 13వ ఆవిర్భావ ఘనంగా దినోత్సవం నిర్వహణ..

జనసేన పార్టీ. పేద, మధ్య, బడుగు బలహీనా వర్గాల పార్టీ..రవి రాజ్ రాథోడ్.



**కాప్ర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా జనసేన పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవాన్ని నిమ్మకాయల పెద్దిరాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు రవి రాజ్ రాథోడ్ పాల్గొని మాట్లాడుతూ, జనసేన పార్టీ ఎప్పటికీ బడుగు, బలహీన వర్గాల పక్షాన నిలబడే పార్టీ అని తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారానికి జనసేన పార్టీ కట్టుబడి పనిచేస్తుందని ఆయన పేర్కొన్నారు. రానున్న రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో జనసేన పార్టీ మరింత బలంగా ముందుకు సాగుతుందని, ప్రజల మద్దతుతో పార్టీని బలోపేతం చేస్తామని ఈ సందర్భంగా రవి రాజ్ రాథోడ్ అన్నారు. ఈ కార్యక్రమంలో వై రమేష్, జనసైనికులు, వీర మహిళలు మరియు పలువురు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. పార్టీ స్థాపక నాయకుడి ఆశయాలను కొనసాగిస్తూ సేవా కార్యక్రమాలు చేపట్టాలని నాయకులు పిలుపునిచ్చారు.

# మేడ్చల్ నియోజకవర్గ యువతలో క్రీడా స్ఫూర్తిని రగిలిస్తూ నిర్వహించిన మేడ్చల్ వారియర్స్ ట్రోఫీ



**మేడ్చల్,వాస్తవ తెలంగాణ డైలీ న్యూస్:** మేడ్చల్ లో నిర్వహించిన వారియర్స్ ట్రోఫీ 2026 టోర్నమెంట్‌లో అద్భుతమైన ప్రదర్శనతో చాంపియన్స్‌గా నిలిచిన "డేర్ బుల్స్" జట్టుకు హృదయపూర్వక అభినందనలు. ఈ విజయానికి కారణమైన కెప్టెన్, వైస్ కెప్టెన్ మరియు జట్టు సభ్యులందరి కృషి, పట్టుదల, సమన్వయం నిజంగా అభినందనీయం. మీ కష్టానికి ఈ విజయం సరైన గుర్తింపు. అలాగే రన్నర్స్‌గా నిలిచిన "ఆల్ఫా టీమ్" కు కూడా హృదయపూర్వక అభినందనలు. మీరు టోర్నమెంట్ అంతా అద్భుతమైన ఆటతీరు ప్రదర్శించి ప్రేక్షకులను అలరించారు. మీ పోరాట స్ఫూర్తి ఎంతో ప్రశంసనీయం. మూడవ మరియు నాల్గవ స్థానాలు సాధించిన జట్లకు కూడా ప్రత్యేక అభినందనలు. మీ అందరి పాల్గొనడం వల్లే ఈ టోర్నమెంట్ మరింత ఉత్సాహభరితంగా, విజయవంతంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసి యువతకు ప్రేరణనిచ్చిన ప్రముఖ నాయకులు తోటకూర జంగయ్య యాదవ్ గారు (డిసిసి అధ్యక్షులు, మేడ్చల్--మల్కాజ్గిరి జిల్లా), శ్రీ మల్లిపెద్ది సుధీర్ రెడ్డి గారు (మాజీ ఎమ్మెల్యే, మెడ్చల్), శ్రీ సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, (మాజీ డిడిసి అధ్యక్షులు), రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీ నక్క ప్రభాకర్ గారు, అలాగే రాష్ట్ర లిక్కర్ కమిటీ ఇన్‌చార్జ్ మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీ వేముల నవీన్ రెడ్డి గారు గార్లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. వారి ఆశీస్సులు మరియు మార్గదర్శకత్వం యువతకు గొప్ప ప్రేరణగా నిలిచాయి.అదేవిధంగా ఈ కార్యక్రమానికి విచ్చేసి తమ మద్దతు తెలిపిన శ్రీ వేముల శ్రీనివాస్ రెడ్డి, (మెడ్చల్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు), శ్రీ రమణ రెడ్డి, (మెడ్చల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు), వర్ధా రెడ్డి,బాల మల్లేష్,శ్రీ రవి మాధవ్, మాజీ కౌన్సిలర్, చాపా రాజు, సత్యనారాయణ గ్రా మార్కెట్), శివ శంకర్, (మార్కెట్ డైరెక్టర్), రేగు రాజు మాజీ కౌన్సిలర్, మధుకర్ యాదవ్, నరేందర్,రవీందర్ రెడ్డి,కోర్వే మహేష్, జే. దేవరాజ్ గారు, శ్రీ స్వామి యాదవ్, హరి కృష్ణ, రాఘవ రెడ్డి ,చిన్న రెడ్డి, వంశీ,విష్ణు, కోటాస్ నరేందర్,శ్రీకాంత్,ప్రేమ్ దాస్, శ్రీకాంత్ యాదవ్, మాజీ ఉప సర్పంచ్ శ్రీ రఘునాథ్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గర్దాస్ నరేందర్,జి. శ్రీనివాస్ గౌడ్,మాజీ ఉప సర్పంచ్ శ్రీ బొక్క రఘుపతి రెడ్డి, చంద్రయ్య, శ్రీ సంతోష్, ఆర్. గోపాల్ రెడ్డి, టోంటా సీధాకర్, రామకృష్ణ, శివ పన్నయ్య సదానంద్ నరేందర్ మల్లేష్ తదితర నాయకులందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు. వారి సమక్షం ఈ కార్యక్రమానికి మరింత గౌరవం మరియు విజయాన్ని అందించింది.ఈ టోర్నమెంట్‌ను విజయవంతం చేయడానికి కృషి చేసిన ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు, అంపైర్లు, స్కోరర్లు, వాలంటీర్లు మరియు సహకరించిన ప్రతి ఒక్కరికీ ప్రత్యేక ధన్యవాదాలు. అలాగే మైదానానికి విచ్చేసి ఆటగాళ్లను ఉత్సాహపరిచిన ప్రేక్షకులు మరియు క్రికెట్ అభిమానులందరికీ నా హృదయపూర్వక కృతజ్ఞతలు. మీ ప్రోత్సాహం యువతలో మరింత ఉత్సాహాన్ని నింపింది. మేడ్చల్ వారియర్స్ ట్రోఫీ -- 2026 కేవలం ఒక టోర్నమెంట్ మాత్రమే కాదు, యువతలో స్నేహం, ఐక్యత, క్రీడా స్ఫూర్తి మరియు సమాజంలో కలిసికట్టుగా ముందుకు సాగాలనే భావనను పెంపొందించిన గొప్ప కార్యక్రమం. భవిష్యత్తులో కూడా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తూ యువతను ప్రోత్సహించేందుకు నేను ఎప్పుడూ సిద్ధంగా ఉంటాను. మరోసారి విజేతలందరికీ మరియు పాల్గొన్న ప్రతి జట్టుకూ హృదయపూర్వక అభినందనలు.

# రంజాన్ తోఫాలను పంపిణీ చేసినా రజితపరమేశ్వర్ రెడ్డి



**ఉప్పల్ వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా ఉప్పల్ కుతుబ్షాహీ పెద్ద మసీదులో ఉప్పల్ డివిజన్ మాజీ కార్పొరేటర్ మందముల రజిత పరమేశ్వర్ రెడ్డి రంజాన్ తోఫాలను పంపిణీ చేశారు.శుక్రవారం ఏర్పాటు చేసిన రంజాన్ తోఫాల పంపిణీకి మరియు సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఖాజా మౌలానా ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో రజితపరమేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు బాకారం లక్ష్మణ్, ఈగ అంజయ్య ముదిరాజ్,బజార్ జగన్నాథ్ గౌడ్, తెల్కల మోహన్ రెడ్డి, లింగంపల్లి రామకృష్ణ , తుమ్మల దేవి రెడ్డి,బూసం రఘునాథ్ రెడ్డి,అస్లాం, అజ్జు,అల్లా భాషా,జలీల,కాసిం, ఆసిఫ్,,అన్వర్ పాషా,అఫ్జల్, ఇషాద్,ఆసిఫ్, సలీం,మినాజ్,నాగూర్ భాషా,ఖాజా,రసూల్ మొహ్మద్,అష్రఫ్,మౌలాలి,జంగీర్ జబ్బార్,బజారు నవీన్ గౌడ్,రంగుల శేఖర్ ముదిరాజ్,జుబేద్, మోసిన్, వాయద్,కుతుబ్షాహి ఉప్పల్ పెద్ద మజీద్ కమిటీ సభ్యులు, ముస్లిం సోదరులు మరియు పట్టణ ప్రజలు తదితరులు ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు.

# ఓకే కుటుంబానికి చెందిన ముగ్గురు మృతి





వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి (ఆంజనేయులు )మెదక్ జిల్లా హవేలీ గణపురం మండలం బూరుగుపల్లి గ్రామానికి చెందిన అమృత గౌడ్ 50. కుమారుడు రిషివర్ధన్ గౌడ్ 14. బీబీపూర్ గ్రామానికి చెందిన అల్లుడు సాయ గౌడ్ 32. మృతి చెందిన ఘటన చోటుచేసుకుంది. ప్రత్యక్ష సాక్షిగా వివరాల ప్రకారం అమృత గౌడ్ బంధువుల ఫంక్షన్ రంగంపేటలో ఉండగా ఫంక్షన్కు హాజరై తిరిగి వస్తున్న గా రాంపూర్ శివారు ప్రాంతంలో సంగారెడ్డి డిపో కు చెందిన టీా 15ఖణ 6566 బస్ యాక్సిడెంట్ కాగా సంఘటన స్థలంలోని ప్రాణాలు కోల్పోయారు. మరణ వార్త విన్న బూరుగుపల్లి, బొగడ భూపతిపురం గ్రామంలో విషాదఛాయలనుకున్నాయి.

# కమలానగర్‌లో జిమ్ పరికరాలు మాయం..!

## ప్రజల సొమ్ము ఎక్కడ..? బాధ్యులు ఎవరు..?



**కాప్ర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా కాప్రా సర్కిల్ పరిధిలోని ఏ ఎస్ రావు నగర్ డివిజన్ పరిధిలోని కమలానగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యాలయంలో గత కొన్నేళ్ల క్రితం యువత ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రజాధనంతో లక్షల రూపాయలు ఖర్చు చేసి ప్రభుత్వం ఏర్పాటు చేసిన జిమ్ పరికరాలు మాయమవ్వడం పెద్ద సంచలనంగా మారింది. గత కొన్నీ నెలలుగా జిమ్ పరికరాలు ఒక్కసారిగా కనిపించకపోవడం కాలనీవాసుల్లో తీవ్ర ఆగ్రహానికి దారితీసింది.లక్షల రూపాయలు వేచ్చించి ప్రభుత్వం కొనుగోలు చేసిన జిమ్ పరికరాలు ఇలా మాయం కావడం వెనుక ఎవరి చేయి ఉందనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. వెల్ఫేర్ అసోసియేషన్ కార్యాలయం మొదటి అంతస్తులో ఉండే జిమ్ గదిలో పరికరాలు గత కొంత కాలంగా నిరూపయోగకరంగా ఉండేవని అనుకుంటుండే , ఇటీవల తలుపులు తెరిచి చూడగా జిమ్ పరికరాలు మొత్తం కనిపించకపోవడంతో విషయం వెలుగులోకి వచ్చింది. జిమ్ పరికరాలు ఎక్కడికి వెళ్లాయి..? వాటిని తరలించింది ఎవరు..? అమ్మేసిందెవరు..? వచ్చిన డబ్బు ఎవరి జేబుల్లోకి వెళ్లింది..? ప్రజల సొమ్ముతో ఏర్పాటు చేసిన సదుపాయాలు ఇలా మాయం కావడం దారుణమని కాలనీవాసులు మండిపడుతున్నారు. ఈ ఘటనపై పోలీసులు,మున్సిపల్ అధికారులు,సంబంధిత అధికారులు పూర్తి స్థాయి విచారణ జరిపి జిమ్ పరికరాలు కనిపించక కుండ పోవడానికి సహకరించిన వారిపై, బాధ్యులను వెంటనే గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు. అధికారులు వెంటనే స్పందించి నిజాలు బయటపెట్టాలని, లేకపోతే పెద్ద ఎత్తున ఆందోళనకు దిగుతామని కాలనీవాసులు హెచ్చరిస్తున్నారు అని తాడూరి గగన్ కుమార్, కన్వీనర్, సమాచార హక్కు పరిరక్షణ కమిటీ, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా తెలిపారు.



# పెళ్లి రద్దు పగగా మారింది యువతికి ఎయిడ్స్ రక్తం ఎక్కించిన యువకుడు

**ఘట్కేసర్ సర్కిల్ వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ సర్కిల్ లో పెళ్లి రద్దు పగగా మారింది...మనిషి రూపంలో మృగం... యువతి జీవితంతో ఆడుకున్న క్రూరుడు హైదరాబాద్‌లో అమానుష ఘటన ప్రస్తుత సమాజంలో సినిమాలను మించిన క్రూరమైన ఘటనలు నిజ జీవితాల్లోనూ చోటు చేసుకుంటున్నాయి. సినిమాల్లోని విలన్ క్యారెక్టర్ల మాదిరిగే కొందరు మృగాల్లా ప్రవర్తిస్తున్నారు. తాజాగా.. హైదరాబాద్ శివారు పోచారంలో అమానుష ఘటన వెలుగుచూసింది. తనను పెళ్లి చేసుకోవడానికి నిరాకరించిందన్న కోపంతో ఓ యువకుడు.. సదరు యువతికి ఎయిడ్స్ రక్తాన్ని ఇంజెక్షన్ ద్వారా ఎక్కించాడు. ఆమె ఇంటికి వెళ్లి బలవంతంగా ఇంజక్షన్ ఇచ్చాడు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర చర్చనీయాంశంగా మారింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పోచారానికి చెందిన మనోహర్ అనే యువకుడికి ఇటీవల ఓ యువతితో పెళ్లి ఖాయమైంది. ఇప్పటికే షాపింగ్, పెళ్లి ఏర్పాట్లు పూర్తి చేశారు. మరికొన్ని రోజుల్లో పెళ్లి ముహూర్తం ఉండగా.. మనోహర్‌కు ఎయిడ్స్ (ఎ×ఎ) ఉన్నట్లు ఇతర బంధువుల ద్వారా అమ్మాయి తరపు కుటుంబసభ్యులకు తెలిసింది. దీంతో సదరు యువతి, ఆమె కుటుంబ సభ్యులు ఒక్కసారిగా షాక్‌కు గురయ్యారు. ప్రాణాంతకమైన వ్యాధి ఉన్న వ్యక్తితో జీవితాన్ని పంచుకోని తన జీవితం నాశనం చేసుకోలేనంటూ యువతి పెళ్లిని నిరాకరించింది. ఈ మేరకు అమ్మాయి కుటుంబసభ్యులు అబ్బాయి తల్లిదండ్రులకు విషయం చెప్పారు. తనతో పెళ్లిని క్యాన్సిల్ చేసుకోవటాన్ని మనోహర్ జీర్ణించుకోలేకపోయాడు. బంధువులు, గ్రామంలో పరువు పోయిందని భావించాడు. తన పెళ్లి రద్దవ్వడానికి ఆ యువతే కారణమని భావించి ఆమెపై పగ పెంచుకున్నాడు. సినిమాల్లో మాదిరిగా ఈ నెల 11న యువతి ఇంటికి వెళ్లిన మనోహర్.. అమ్మాయితో గొడవకు దిగాడు. తనను పెళ్లి ఎందుకు చేసుకోవంటూ నిలదీస్తూ ఘర్షణకు దిగాడు. ఆ తర్వాత ముందే తెచ్చికున్న సిరంజితో ఎయిడ్స్ ఉన్న రక్తాన్ని ఆమెకు బలవంతంగా ఎక్కించాడు. దీంతో ఒక్కసారిగా షాక్‌కు గురైన బాధితురాలు గట్టిగా కేకలు వేసింది. కుటుంబ సభ్యులు, ఇరుగుపొరుగు వారు అక్కడకు చేరుకొని మనోహర్‌ను పట్టుకున్నారు. అనంతరం బాధితురాలిని వెంటనే సమీపంలోని హాస్పిటల్ తరలించి వైద్య పరీక్షలు చేయించారు. ప్రస్తుతం బాధితురుల ఆసుపత్రిలోనే ఉంది. యువతి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. బలవంతంగా ఎయిడ్స్ ఇంజెక్షన్ ఇచ్చిన నిందితుడు మనోహర్‌ను అరెస్టు చేశారు. ఇలా ఒక యువతి జీవితంతో ఆడుకున్న నిందితుడిపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. ఇది చాలా దారుణమైన విషయమని ఇప్పుడా అమ్మాయిని




ఎవరు పెళ్లి చేసుకుంటారని అక్కడి ప్రజలు మండిపడుతున్నారు.

# రహదారి ఆక్రమణలు తొలగించండి

## -౦ పాడి రైతులకు తీవ్ర ఇబ్బందులు
## -౦ చైర్మన్, కమిషనర్‌కు కురుమ సంఘం వినతి



**గుమ్మడిదల,వాస్తవ తెలంగాణ న్యూస్:** తాత ముత్తాతల కాలం నుంచి పశువులను మేపుకు తీసుకెళ్లేందుకు ఉపయోగిస్తున్న రహదారిని అక్రమంగా ఆక్రమించి మూసివేసిన ఘటనపై చర్యలు తీసుకోవాలని కురుమ సంఘం సభ్యులు కోరారు. ఈ మేరకు శనివారం గుమ్మడిదల మున్సిపల్ చైర్మన్ చిన్నపాపని కుమార్ గౌడ్, మున్సిపల్ కమిషనర్ దశరథకు వినతి పత్రం అందజేశారు.గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలోని సర్వే నంబర్లు 678, 679, 680, 681, 682, 683, 684, 694, 695, 696, 697, 698, 699లలో ఉన్న భూమిని కొంతమంది వ్యక్తులు అక్రమంగా ఆక్రమించినట్లు కురుమ సంఘం సభ్యులు ఆరోపించారు. ఈ భూమిని ఆక్రమించడంతో పాటు గ్రామ ప్రజలు, పాడి రైతులు ఉపయోగించే రహదారిని కంచె వేసి మూసివేసినట్లు తెలిపారు.దీనివల్ల గ్రామ ప్రజల రాకపోకలకు ఇబ్బందులు కలుగుతున్నాయని పేర్కొన్నారు. ముఖ్యంగా పాడి రైతులు తమ పశువులను మేతకు తీసుకెళ్లడంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలిపారు. అలాగే ఈ భూమి వెనుక భాగంలో ఉన్న రైతులు తమ వ్యవసాయ భూములకు వెళ్లేందుకు సరైన దారి లేక ఇబ్బందులు పడుతున్న పరిస్థితి ఉందని వెల్లడించారు.ఈ భూమి ప్రస్తుతం కోట్ల రూపాయల విలువ చేసే ఆస్తిగా ఉండటంతో ఇటువంటి అక్రమ ఆక్రమణలు కొనసాగితే ప్రజలకు, ప్రభుత్వ భూమికి నష్టం కలిగే అవకాశం ఉందని కురుమ సంఘం సభ్యులు తెలిపారు. ప్రభుత్వం అధికారులు తక్షణమే స్పందించి ఆక్రమణలను తొలగించాలని డిమాండ్ చేశారు. లేకపోతే రైతుల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలకు సిద్ధమవుతామని హెచ్చరించారు.కురుమ సంఘం వార్డు కౌన్సిలర్ కత్తుల రమేష్, అధ్యక్షుడు సప్పటి భాస్కర్, సంఘం నాయకులు కల్పగురి మల్లేష్, సంఘం మల్లేష్, పాదాల ప్రసాద్, మాద నర్సింలు, కొత్త సుధాకర్, మాద యాదగిరి, నాయకులు పొన్నాల శ్రీనివాస్ రెడ్డి, దాసరి ఆంజనేయులు యాదవ్, రైతు సంఘం నాయకులు నందకిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# తారా ప్రభుత్వ కళాశాల స్వయం ప్రతిపత్తి కెరీర్ గైడెన్స్ అవగాహన కార్యక్రమం



**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్** సంగారెడ్డి జిల్లా తారా ప్రభుత్వ కళాశాల స్వయం ప్రతిపత్తి సంగారెడ్డి లోని కెరీర్ గైడెన్స్ సెల్ ఆధ్వర్యంలో కెరీర్ అవకాశాలపై మార్గదర్శకం పీజీ బి.ఎడ్ టీజీఐసెట్ ఎల్ ఉన్నత విద్య అనే అంశంపై అవగాహన కార్యక్రమం ఈ రోజు కళాశాల సెమినార్ హాల్లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బి.ఎస్.సి లైఫ్ సైన్సెస్ ఎ ఫిజికల్ సైన్సెస్ రెండో మరియు మూడో సంవత్సరం విద్యార్థులు సుమారు 130 మంది నమోదు చేసుకోగా, వారిలో 110 మందికి పైగా విద్యార్థులు హాజరై చురుకుగా పాల్గొని, వివిధ కెరీర్ అవకాశాలు మరియు ఉన్నత విద్యకు సంబంధించిన మార్గాలపై విలువైన అవగాహన పొందారు. ఈ కార్యక్రమానికిమైక్రోబయాలజీ విభాగం సహాయ ప్రొఫెసర్ డా. ఆర్. వి. రామచంద్ర వనరుల వ్యక్తిగా రిసోర్స్ పర్సన్‌గా పాల్గొని, కెరీర్ అవకాశాలు, పీజీ చదువులు మరియు పోటీ పరీక్షలపై ఆకర్షణీయమైన మరియు సమాచారపూర్వకమైన పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా విద్యార్థులకు వివరణాత్మకంగా తెలియజేశారు. సుమారు ఒక గంటపాటు సాగిన ఈ కార్యక్రమం విద్యార్థుల భవిష్యత్ విద్యా మరియు వృత్తి ప్రణాళికలకు స్పష్టమైన మార్గదర్శకత్వాన్ని అందించింది. కెరీర్ గైడెన్స్ సెల్ సమన్వయకర్త డా.ఎన్. విజయ భాస్కర్ రెడ్డి కార్యక్రమాన్ని సమన్వయం చేయగాకార్యక్రమం ముగింపులో కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎం. ప్రవీణ ప్రేరణాత్మక సందేశం అందిస్తూ విద్యార్థులు తమ లక్ష్యాలను స్పష్టంగా నిర్ణయించుకొనిఅంకితభావంతో ఉన్నత విద్యను అభ్యసించాలని సూచించారు. ప్రాధ్యాపకులు డాకే. సుజాత, శ్రీ చిలుక సోలోమన్ రాజు డా పి. వినోద్ కుమార్, డావల్లీ సౌభాగ్యం మరియు డాజీ. దయానంద్ ఆర్య పాల్గొన్నారు. ఈ కార్యక్రమం విద్యార్థులకు తమ కెరీర్ మార్గాలను రూపొందించుకోవడంలో స్పష్టత మరియు ప్రోత్సాహాన్ని అందిస్తూ ఎంతో ప్రయోజనకరంగా నిలిచింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# ప్రజా పాలనా- ప్రగతి ప్రణాళిక 99 కార్యక్రమం.. డి సి వాణి రెడ్డి




**ఘట్కేసర్ సర్కిల్ వాస్తవ తెలంగాణ న్యూస్/** 'ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక' 99 రోజుల కార్యాచరణలో భాగంగా, శనివారం మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ ఘట్కేసర్ సర్కిల్లో 'ఈ-వేస్ట్ మెగా డ్రైవ్' కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. పోచారం డివిజన్ అన్నోజిగూడ ఎస్టీ కమ్యూనిటీ హాల్‌లో 'ఈ-వేస్ట్ మెగా డ్రైవ్' కార్యక్రమంలో మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ ఏ. వాణి పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ మాట్లాడుతూ.. సాంకేతికత పెరుగుతున్న కొద్దీ ఎలక్ట్రానిక్ వ్యర్థాలు (వ-ఔుర్వ) పర్యావరణానికి పెద్ద సవాలుగా మారుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. పాడైపోయిన సెల్‌ఫోన్లు, కంప్యూటర్లు, బ్యాటరీలు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను ఎక్కడపడితే అక్కడ పారవేయకుండా, శాస్త్రీయ పద్ధతిలో రీసైక్లింగ్ చేయడమే ఈ డ్రైవ్ యొక్క ముఖ్య ఉద్దేశమని తెలిపారు.

**కార్యక్రమ విశేషాలు:** యువ ఎకో మేనేజ్మెంట్ భాగస్వామ్యం: ఈ మెగా డ్రైవ్‌లో 'యువ ఎకో మేనేజ్మెంట్' సంస్థ ప్రతినిధులు పాల్గొని, సేకరించిన వ్యర్థాలను సురక్షితంగా తరలించే బాధ్యతను తీసుకున్నారు. ప్రజల భాగస్వామ్యం: అన్నోజిగూడ మరియు పరిసర ప్రాంత ప్రజలు, మహిళా సంఘాల ఆర్.పి లు ఉత్సాహంగా పాల్గొని తమ ఇళ్లలోని ఎలక్ట్రానిక్ వ్యర్థాలను అందజేశారు. అవగాహన: ఈ-వేస్ట్ వల్ల కలిగే ఆరోగ్య సమస్యలు, భూగర్భ జలాలు కలుషితం కాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించారు. పర్యావరణాన్ని కాపాడుకోవడంలో పౌరులందరూ బాధ్యతగా వ్యవహరించాలని, ఇలాంటి కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తామని డిప్యూటీ కమిషనర్ వాణి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది మరియు ప్రజలు పాల్గొన్నారు.

# నాగారం డివిజన్ లో రంజాన్ తొఫాలను పంపిణీ చేసినా కాంగ్రెస్ పార్టీ నాయకులు..



**కీసర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా నాగారం డివిజన్ లో పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని నాగారం డివిజన్‌లో ఉన్న మసీదులో ముస్లిం సోదర సోదరీమణులకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నాగారం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముప్పు శ్రీనివాస్ రెడ్డి, నాయకులు రంజాన్ తోఫాలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి రాష్ట్ర హజ్ కమిటీ సభ్యుడు ముజీవుద్దీన్ ముఖ్య అతిథిగా హాజరై ముస్లిం సోదర సోదరీమణులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేస్తూ తోఫాలను పంపిణీ చేశారు. నాగారం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముప్పు శ్రీనివాస్ రెడ్డి సందర్భంగా మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఒక్క కాంగ్రెస్ పార్టీ మాత్రమే అన్ని మతాలను,కులాలను,సామాన్యయంగా ప్రజలకు ప్రతి పండగలో బాగంగా రంజన్ మాసం సందర్భంగా ప్రభుత్వ కానుకలను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశానుసారం ముస్లిం మహిళలు సోదరులకు రంజాన్ పండుగ తొఫాలనూ నాగారం డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకుల చేత అందించడం జరిగింది. ఈ పండుగ సోదరభావం, పరస్పర సహకారం మరియు సేవా భావానికి ప్రతీక అని పేర్కొన్నారు. ముస్లిం సోదర సోదరీమణులు శాంతి, సౌభ్రాతృత్వంతో రంజాన్ పండుగను జరుపుకోవాలని నాగారం డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బండారి మల్లేష్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,మాజీ సర్పంచ్ గూడూరు అశోక్ గౌడ్,కౌన్సిలర్లు పంగ హరిబాబు, మాదిరెడ్డి వెంకట్ రెడ్డి, కీసర మండలం మాజీ ఎంపీటీసీ మంచాల ప్రవీణ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సతీష్ గౌడ్, కొండల్ రెడ్డి,జీవన్ రెడ్డి, పర్వత్ రెడ్డి.పాల్గొన్నారు.

# 10వ తరగతి విద్యార్థులకు ఆల్ ది బెస్ట్ మాజీ సర్పంచ్ సరితా సురేందర్ గౌడ్

### భయం లేకుండా ఆత్మవిశ్వాసంతో పరీక్ష రాయండి .
### మెరుగైన భవిష్యత్తుకు ఇది మొదటి అడుగు.
### ఎలాంటి ఆలోచన లేకుండా ప్రశాంతంగా పరీక్షల పై దృష్టి పెట్టండి.



**జిన్నారం,వాస్తవ తెలంగాణ న్యూస్:** ప్రతి విద్యార్థి క్రమశిక్షణ పట్టుదలను ఆయుధాలుగా చేసుకొని ముందుకు సాగితే అనుకున్న లక్ష్యాలను సులభంగా సాధించవచ్చని నేడు పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులకు మాజీ సర్పంచ్ సరిత సురేందర్ గౌడ్ అభినందనలు తెలిపారు విద్యార్థి విద్యా ప్రస్థానంలో పదవ తరగతి అనేది ఒక మైలురాయి లాంటిదని భవిష్యత్తులో చేపట్టబోయే ఉన్నత చదువులకు ఇది పునాది వేస్తుందనిఆయన పేర్కొన్నారు. భయం ఆందోళన వంటి సానుకూల భావాలను పక్కనపెట్టి ధైర్యంతో దృఢ సంకల్పంతో పరీక్షలను ఎదుర్కోవాలని ఆయన పిలుపునిచ్చారు ప్రణాళిక బద్ధమైన ప్రిపరేషన్ విద్యార్థులను విజయం వైపు నడిపిస్తుందని ఆయన తెలిపారు విద్యార్థుల మెరుగైన భవిష్యత్తుకు ఇది మొదటి అడుగని విద్యార్థులు ఎలాంటి ఆందోళన చెందకుండా ప్రశాంతంగా పరీక్షలపై దృష్టి పెట్టాలని విద్యార్థులను కోరారు పదవ తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు మరొకసారి అభినందనలు తెలిపారు

# నల్ల పోచమ్మ కృపతో భక్తులు ఆనందంగా ఉండాలి

### -౦ గుమ్మడిదల మున్సిపల్ చైర్మన్ చిన్నపాపని కుమార్ గౌడ్
### నల్ల పోచమ్మ కృపతో భక్తులు ఎల్లప్పుడూ సుఖసంతోషాలతో ఉండాలని గుమ్మడిదల మున్సిపల్ చైర్మన్ చిన్నపాపని కుమార్ గౌడ్ తెలిపారు.



**గుమ్మడిదల,వాస్తవ తెలంగాణ న్యూస్:** గుమ్మడిదల పురపాలక సంఘం పరిధిలోని 1వ వార్డులో సీజీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన నల్ల పోచమ్మ విగ్రహ ప్రతిష్ఠ జాతర మహోత్సవంలో శనివారం మున్సిపల్ చైర్మన్ కుమార్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ దశరథ్ తో కలిసి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం కుమార్ గౌడ్ మాట్లాడుతూ.. నల్ల పోచమ్మ ఆశీస్సులతో ప్రాంత ప్రజలు ఆరోగ్యంగా, ఆనందంగా ఉండాలని ఆకాంక్షించారు. గ్రామాల్లో సంప్రదాయాలు, ఆచారాలను కాపాడుతూ ఇలాంటి ధార్మిక కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కత్తుల రమేష్, మాజీ సర్పంచ్ నరసింహారెడ్డి, నాయకులు పొన్నాల శ్రీనివాస్ రెడ్డి, ఆలయ నిర్వాహకులు సికెజీ యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సమాజ మార్పు కోసం విద్య కీలకం జర్నలిస్ట్ ప్రవీణ్ కుమార్



**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్** సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణంలో సమాజంలో మార్పు రావాలంటే విద్య ఎంతో కీలకమని జర్నలిస్ట్ ప్రవీణ్ కుమార్ అన్నారు. తన జన్మదినం సందర్భంగా గురువారం జహీరాబాద్ లోని శ్రీ సరస్వతి శిశు మందిర్ హైస్కూల్లో విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్, పెన్నులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుంటేనే జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకుంటారని తెలిపారు. ప్రతి విద్యార్థి తన లక్ష్యాన్ని నిర్దేశించుకుని కష్టపడి చదవాలని సూచించారు. సమాజంలో మంచి మార్పు తీసుకురావడంలో విద్య ముఖ్య పాత్ర పోషిస్తుందని అన్నారు.తన జన్మదినాన్ని సామాజిక సేవా కార్యక్రమాలతో జరుపుకోవడం ఆనందంగా ఉందని ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు జ్యోతి, రమాదేవి, రేణుక, పూజా, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# ముస్లింల ఆర్థిక అభ్యున్నతికి కృషి

## ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెల్లాపూర్ లో ఈద్ కా తోఫా పంపిణీ



**రామచంద్రాపురం,వాస్తవ తెలంగాణ న్యూస్:** పటాన్చెరువు నియోజకవర్గ పరిధిలోని ముస్లింల ఆర్థిక అభ్యున్నతికి సంపూర్ణ సహకారం అందిస్తున్నామని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని వే ఫెయిర్ సమీపంలో దర్గాలో శనివారం ఉదయం ఏర్పాటు చేసిన సమావేశంలో మైనార్టీ సోదరులకు ఈద్ కా తోఫాలను ఆయన పంపిణీ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలలో మైనార్టీలకు తగు ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. సొంత నిధులతో నిరుపేద మైనార్టీలను ఆదుకోవడంతోపాటు.. ఈద్గాలు మసీదులు ఆశిర్ఖానాలు నిర్మిస్తున్నామని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లోనూ అండగా ఉ ఒటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు దేవేందర్ యాదవ్, బాబ్జి, నాగరాజు, శ్రీశైలం, శ్రీపాల్ రెడ్డి, శ్రీకాంత్, మైనార్టీ మత పెద్దలు పాల్గొన్నారు.

# మెదక్ మున్సిపాలిటీలోని 2,3,30,31 వార్డులలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక అనిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్‌మున్సిపల్ చైర్మన్,వైస్ చైర్మన్

వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి (ఆంజనేయులు )తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా చేపట్టుచున్న ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా శనివారం రోజు వార్డు నంబరు 2,3,30,31 వార్డులలో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమంను నిర్వహించడం జరిగింది. అనిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్ ను సందర్శించడం జరిగింది.ఈ సందర్భంగా చైర్ పర్సన్,వైస్ చైర్ పర్సన్ ఏబిసి.సెంటర్ లో ఉన్న సిబ్బందికి విధులను సక్రమంగా నిర్వహించుటకు దిశా నిర్దేశం చేసినారు.పై కార్యక్రమాలలో మున్సిపల్ చైర్ పర్సన్ కానుగు రాధిక భూపతి రాజు,మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ దొంతి నరేష్ గౌడ్,సంబంధిత వార్డు కౌన్సిలర్లు,ఇతర నాయకులు, మున్సిపల్ కమిషనర్, మేనేజర్,శానిటేషన్ సిబ్బంది వార్డుల ప్రజలు పాల్గొన్నారు.







# మెదక్ కేవల్ కిషన్ భవన్ లో కారల్ మార్క్స్143 వ వర్ధంతి

**పెట్టుబడి దారి వ్యవస్థను ఎదిరించడానికి మార్క్సిజమే పరిష్కారం**
**సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చుక్క రాములు**




వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి (ఆంజనేయులు )పెట్టుబడి దారి వ్యవస్థను ఎదిరించడానికి మార్క్సిజమే పరిష్కారం.కారల్ మార్క్స్ వర్ధంతి సభలో చుక్క రాములు పిలుపు.శనివారం నాడు కారల్ మార్క్స్ 143 వ వర్ధంతి సందర్భంగా మెదక్ జిల్లా కేంద్రంలోని కేవల్ కిషన్ భవన్ లో నిర్వహించిన మార్క్స్ వర్ధంతి సభలో ముఖ్య అతిథి గా హాజరై ప్రసంగించారు.సి.పి.ఎం. రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు చుక్క రాములు ప్రసంగిస్తూ నేడు సమాజంలో కొనసాగు తున్న ఆర్థిక, సామాజిక దోపిడీని ఎదిరించే మార్గం కారల్ మార్క్స్ సిద్ధాంతంలో నే ఉన్నదని చుక్క రాములు అన్నారు.నాడు ప్రపంచ పెట్టుబడి దారి వ్యవస్థ ఆర్థిక సామాజిక దోపిడీ నుండి విముక్తి పోరాటాల రూపకల్పన చేసింది మార్క్స్ అన్నారు.మార్క్స్ సిద్ధాంతాల ఆధారంగా లెనిన్ ఆచరణ సిద్ధాంతం ఆధారంగా 1917 లో ఏర్పడిన రష్యన్ సోషలిస్ట్ వ్యవస్త కార్మిక వర్గానికి కనీస సౌకర్యాలు కల్పించిందని అన్నారు.నేడు అమెరికా సామ్రాజ్య వాద కాంక్ష తో అనేక దేశాల పై యుద్ధాలు చేస్తుంటే,వాటి నివారణకు ప్రపంచం అంతా కమ్యూనిస్ట్ దేశం చైనా,ఒకప్పటి కమ్యూనిస్టు దేశం రష్యా వైపు చూస్తోందన్నారు.2005 లో అమెరికా లో ఆర్థిక సంక్షోభం వస్తే సంక్షోభ పరిష్కారానికి మార్క్స్ పెట్టుబడి గ్రంథంలో నే పరిష్కారం దొరుకుతుందని ప్రపంచ ఆర్థిక వేత్తలు తొంగి చూశారని అన్నారు.2020 లో ప్రపంచాన్నీ కుదిపేసిన కరోనా లో పెట్టుబడి దారి దేశాలన్నీ అతలాకుతలం ఐతే సోషలిస్టు దేశం భౌగోళికంగా ఆర్థికంగా చిన్న దేశం అయిన క్యూబా అనేక దేశాలకు సహాయం చేసిందన్నారు. అంతిమగా దోపిడీ వ్యవస్త ను కూల్చే మార్గం కారల్ మార్క్స్ చెప్పిన సిద్ధాంతలోనే ఉన్నదని అన్నారు. సి.పి.ఎం.పార్టీ మార్క్స్ ఆశయాల కొనసాగింపుకు కృషి చేస్తుందన్నారు. మార్చి నెలంతా ప్రజా సమస్యల పై అధ్యయనం పోరాటాలు నిర్వహించాలని సి.పి.ఎం. రాష్ట్ర కమిటీ నిర్ణయించింద న్నారు.సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి కె.నరసమ్మ మాటాడుతూ మార్చి 17 న మున్సిపల్ కార్యాలయాలు, తహశీల్దారు కార్యాలయాల ముందు,ధర్నాలు చేయాలని పిలుపు ఇచ్చారు.24 వ తేదీన జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించాలని ఈ దర్నాలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని అన్నారు.ఈ కార్యక్రమం లో సి.పి.ఎం.రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం.ఆడివయ్య, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బాలమని,ఏ.మల్లేశం, కే.మల్లేశం,బస్వరాజు,జిల్లా కమిటీ సభ్యులు డి.మల్లేశం, సంతోష్,అజయ్,పూర్ణ, కార్యకర్తలు యశోద, శౌకత్,కవిత,బాబు, నరేందర్,వెంకట్,ప్రవీణ్,తుకారాం తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# నూతన సబ్ స్టేషన్ ను ప్రారంభించిన ఏమ్మెల్యే

వాస్తవ తెలంగాణ: నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (మార్చి 14): నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం పదర మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసినట్టువంటి 33/11 ఖ.ఎ విద్యుత్ సబ్ స్టేషన్ ను వంశీకృష్ణ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తెచ్చారు.ఈ సందర్భంగా ఏమ్మెల్యే మాట్లాడుతూ పదర మండల కేంద్రంలో కొత్త సబ్ స్టేషన్ వల్ల జ్యోతి నాయక్ తండా, పదర గ్రామాలలో



తక్కువ వోల్టేజ్ సమస్యలు తగ్గి నిరంతరాయంగా, నాణ్యమైన విద్యుత్ అందుతుందని, రైతులకు వ్యవసాయ మోటార్లకు సరిపడి విద్యుత్ అందడం ద్వారా పంటలకు సాగుఉపయోగపడుతుందని, ఇళ్లల్లో ఫ్యాన్లు, లైట్లు, ఇతర గృహోపకరణాలు సక్రమంగా పనిచేయడానికి వీలవుతుందన్నారు. అచ్చంపేట నియోజకవర్గంలో జరుగుతున్న ఇతర అభివృద్ధి పనుల గురించి వివరిస్తూ, భవిష్యత్తులో విద్యుత్ రంగానికి లేదా ఈ గ్రామాలకు చేయబోయే నిధుల కేటాయింపు గురించి మాట్లాడుతూ విద్యుత్ శాఖ అధికారులు మరియు ఇంజనీర్లు పనులు పూర్తి చేయడంలో సహకరించిన సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

# తొలిరోజు 10వ తెలుగు పరీక్షా ప్రశాంతం

**మన్ననూర్ లో పదవ తరగతి పరీక్షా కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్.**



వాస్తవ తెలంగాణ: నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (మార్చి 14): నాగర్ కర్నూల్ జిల్లా వ్యాప్తంగా పదో తరగతి పరీక్షలు శనివారం ప్రారంభమయ్యాయి. 60 కేంద్రాలలో నిర్వహించిన పరీక్షల్లో 10,651 మంది విద్యార్థులకుగాను 10,630 మంది పరీక్షలు రాశారు. 21 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారని, తొలిరోజు తెలుగు పరీక్షకు 98.80% హాజరు శాతం నమోదయిందని డీఈఓ రమేష్ కుమార్ తెలిపారు.అదేవిధంగా ఇదివరకు పరీక్షల్లో తప్పిన ప్రైవేట్ విద్యార్థులు 5 మందికి గాను, నలుగురు విద్యార్థులు హాజరు కాగా ఒక విద్యార్థి గైర్హాజరైనట్లు తెలిపారు.నాగర్ కర్నూల్ జిల్లా వ్యాప్తంగా పదో తరగతి పరీక్షలు శనివారం ప్రారంభమయ్యాయి. 60 కేంద్రాలలో పరీక్షలు నిర్వహించారు.తొలి రోజు పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయని డిఇఓ రమేష్ కుమార్ అన్నారు.శనివారం అమ్రాబాద్ మండలం మన్ననూరు సాంఘిక సంక్షేమ శాఖ బాలికల గురుకుల పాఠశాలలో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రాన్ని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ పరిశీలించారు. విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలపై కలెక్టర్ ఆరా తీశారు. తాగునీరు, వైద్యశిబిరాన్ని పరిశీలించి, సిబ్బందికి సూచనలు, సలహాలు ఇచ్చారు.తొలిరోజు పరీక్షకు హాజరైన విద్యార్థుల హాజరు పై కలెక్టర్ ఆరా తీశారు. పరీక్షా కేంద్రంలో 208 విద్యార్థులకు గాను 207 మంది హాజరయ్యారని ఒక విద్యార్థి గైర్హాజరయ్యారని సి ఎస్, కలెక్టర్కు తెలిపారు. విద్యార్థి నేటి తొలి పరీక్షకు గైర్హాజర్ గల కారణాలను తెలుసుకోవాలని, సంబంధిత పాఠశాలల ఉపాధ్యాయులు పరీక్షలకు గైర్హాజర్ కాకుండా చూడాలని కలెక్టర్ ఈ సందర్భంగా కోరారు. పరీక్షల్లో ఎలాంటి మాల్ ప్రాక్టీస్ జరగకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సి ఎస్, డిఓ లను ఆదేశించారు.జిల్లా వ్యాప్తంగా 34 పరీక్ష కేంద్రాలను అధికారులు తొలిరోజు తనిఖీలు చేసినట్లు డీఈవో తెలిపారు.డీఈవో రమేష్ కుమార్ పాలెం, నాగర్ కర్నూల్ లో రెండు పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసి పరీక్ష ప్రక్రియను పరిశీలించారు. జిల్లావ్యాప్తంగా 4 ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు 34 పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసినట్లు డిఇఓ తెలిపారు. తొలి రోజు ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు లేకుండా తెలుగు పరీక్ష ప్రశాంతంగా జరిగిందని డిఈవో రమేష్ కుమార్ ఈ సందర్భంగా తెలిపారు.

# అనురాగ్ విశ్వవిద్యాలయంలో ఘనంగా సిఎస్ఐ ఏఐ100కే లీడర్‌షిప్ మరియు ఇంపాక్ట్ సమ్మిట్

-కృత్రిమ మేధస్సుపై అవగాహన సదస్సు
-ముఖ్య అతిథిగా విచ్చేసిన ఉన్నత విద్యామండలి ఛైర్మన్ ప్రొఫెసర్ వి. బాలకిష్ట రెడ్డి

వాస్తవ తెలంగాణ: ఘట్‌కేసర్ ప్రతినిధి / మార్చి 14: సాంకేతిక రంగంలో వస్తున్న విప్లవాత్మక మార్పులకు అనుగుణంగా విద్యార్థులను తీర్చిదిద్దడమే లక్ష్యంగా ఘట్‌కేసర్ సర్కిల్, పోచారం డివిజన్ పరిధిలోని వెంకటాపూర్ లో ఉన్న అనురాగ్ విశ్వవిద్యాలయం మరియు కంప్యూటర్ సొసైటీ ఆఫ్ ఇండియా (సిఎస్ఐ) హైదరాబాద్ చాప్టర్ సంయుక్తంగా నిర్వహించిన సిఎస్ఐ ఏఐ100కే లీడర్‌షిప్ మరియు ఇంపాక్ట్ సమ్మిట్ శనివారం అత్యంత వైభవంగా జరిగింది. కృత్రిమ మేధస్సు (ఏఐ) పై అవగాహన కల్పించడం, భవిష్యత్ సవాళ్లకు విద్యార్థులను సిద్ధం చేయడం ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశ్యం. ఈ సందర్భంగా ఈ సమ్మిట్‌కు ముఖ్య అతిథిగా విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యామండలి ఛైర్మన్ ప్రొఫెసర్ వి. బాలకిష్ట రెడ్డి మాట్లాడుతూ, మారుతున్న కాలానికి అనుగుణంగా ఉన్నత విద్యలో ఏఐ మరియు ఇతర అత్యాధునిక సాంకేతికతలను పాఠ్యాంశాల్లో చేర్చడం అత్యవసరమని పేర్కొన్నారు. ఇది విద్యార్థులను అంతర్జాతీయ స్థాయి పోటీకి సిద్ధం చేస్తుందని




ఆశాభావం వ్యక్తం చేశారు. అనురాగ్ విశ్వవిద్యాలయ ఛైర్మన్ డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి ప్రసంగిస్తూ, ఒక విద్యాసంస్థ పురోగతికి మూడు కీలక అంశాలు అవసరమని తెలిపారు. ఆధునిక మౌలిక సదుపాయాలు, నైపుణ్యం కలిగిన అధ్యాపకులు, మరియు సృజనాత్మకతను ప్రేరేపించే విద్యా వాతావరణం ఈ మూడింటి కలయికతోనే విద్యార్థుల్లో పరిశోధనా దృక్పథం, నాయకత్వ లక్షణాలు మెరుగుపడతాయని ఆయన అన్నారు. సమ్మిట్‌లో భాగంగా విద్యార్థులు ప్రదర్శించిన ఏఐ100కే ఇన్నోవేషన్ ఎక్స్‌పో అందరినీ ఆకట్టుకుంది. హెల్త్‌కేర్ టెక్నాలజీ, రోబోటిక్స్, సెమీకండక్టర్లు మరియు బయోటెక్నాలజీ వంటి రంగాలలో విద్యార్థులు రూపొందించిన వినూత్న ప్రాజెక్టులు వారి ప్రతిభకు నిదర్శనంగా నిలిచాయి. ఈ ఎక్స్‌పోకు హైవ్ ఇన్క్యుబేషన్ సెంటర్ అసోసియేట్ డైరెక్టర్ డాక్టర్ ఎన్. మదన్ మోహన్ రెడ్డి సమన్వయకర్తగా వ్యవహరించారు. ఉత్తమ ప్రాజెక్టులకు రూ,,50,000/- నగదు బహుమతి నిధిని కూడా ప్రకటించారు. ఇదే వేదికపై సిఎస్ఐ వరల్డ్ రికార్డ్ ఇనిషియేటివ్ గుర్తింపును ప్రకటించడం విశేషం. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ ప్రతినిధులు, సిఎస్ఐ ప్రతినిధులు, విద్యార్థులు మరియు అధ్యాపకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# హిందూ ద్రోహి తుంగతుర్తి ఎమ్మెల్యే క్షమాపణలు చెప్పాలి అఖిల బ్రాహ్మణ సేవా సంఘం డిమాండ్



వాస్తవ తెలంగాణ:, జగిత్యాల ప్రతినిధి, మార్చి 14 : తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ వేద ఆశీర్వచనం చేసిన బ్రాహ్మణులపై బూతు పదాలు వాడినందుకు క్షమాపణలు చెప్పాలని అఖిల బ్రాహ్మణ సేవా సంఘం డిమాండ్ చేసింది. ఈ మేరకు శనివారం మధ్యాహ్నం తాసిల్ చౌరస్తా వద్ద అంబేద్కర్ విగ్రహం ముందు తుంగతుర్తి ఎమ్మెల్యే సామెల్ చిత్రపటాన్ని దగ్ధం చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ గాంధీభవన్లో 12,వ తేదీన మానకొండూరు ఎమ్మెల్యే కవ్వం పల్లి సత్యనారాయణకు ఎస్సీ సెల్ ఛైర్మన్ గా పదవి ప్రమాణ స్వీకారం జరిగిన సభలో బ్రాహ్మణులు మానకొండూరు ఎమ్మెల్యేకు వేద ఆశీర్వచనం చేశారు. ఈ సందర్భంగా తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ మాట్లాడుతూ బాపనోళ్ళు చదివిన మంత్రాల్లో లం.. కొడుకు లాంటి బూతు పదాలు పలికారు. ఈ సభలో అడ్లూరి లక్ష్మణ్ పొన్నం ప్రభాకర్ తదితర మంత్రులు పలువురు దళిత ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. బహిరంగంగా వేదమంత్రాల అర్థం తెలుసుకోకుండా వేద ఆశీర్వ చనం చేసిన బ్రాహ్మణులను పరుష పదజాలంతో ఆయన మాట్లాడడం సరి కాదని అన్నారు. సర్వేజనా సుఖినోభవంతు అంటూ వేద ఆశీర్వచనం చేసి శతమానం భవతి లాంటి వేదవాక్కులు పలికిన బ్రాహ్మణులను వేదాలను కించపరిచే విధంగా మాట్లాడాన్ని ఖండిస్తూ ఆగ్రహం వ్యక్తం చేశారు బేషరతుగా క్షమాపణలు చెప్పాలని సభలో ఉన్న మంత్రులు ఎమ్మెల్యేలు కూడా వింటూ ఉండగా ఇలాంటి పరుష పదాలు వాడిన వ్యక్తిని ఎవరు కూడా అడ్డుకోలేకపోవడం ఇది హిందూ ధర్మం దౌర్భాగ్యం అని అన్నారు. ఏ మతంలో అయినా ఆశీస్సులు అందజేసేటప్పుడు తిట్ల పురాణం ఉండదని అన్ని మతాలు మంచినే బోధిస్తాయని తుంగతుర్తి ఎమ్మెల్యే తెలుసుకుంటే బాగుంటుందని అన్నారు. చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడానికి తాము వెనుకాడమని కరాకండిగా తెలిపారు. ప్రతి బ్రాహ్మణుడు లోకాసమస్తా సుఖినోభవంతు అందరూ బాగుండాలని ప్రతినిత్యం కోరుకుంటారని అలాంటి బ్రాహ్మణులను దుర్భాషలాడడం తుంగతుర్తి ఎమ్మెల్యేగా ఆ పదవికి ఆయన అనర్హుడని ఆగ్రహం వ్యక్తం చేశారు. మంత్రులు గాని ఎమ్మెల్యేలు గానీ కాంగ్రెస్ పార్టీకి చెందినవారు మౌనంగా ఉంటే వారు హిందూ ధర్మానికి వ్యతిరేకులని ముద్రపడే అవకాశం ఉందని ఇది గుర్తుంచుకోవాలని హెచ్చరించారు. ఎవ్వరైనా తమ పదవిని చూసుకొని నోటికొచ్చినట్లు మాట్లాడితే వాళ్లకు సరియైన బుద్ధి చెప్పే సామర్థ్యం తమకుందని బ్రాహ్మణ సంఘం నాయకులు మరోసారి హెచ్చరించారు. ఇదిలా ఉండగా ఆది జాంబవ పరియోజన ప్రాంత ప్రముఖ అలగుర్తి లక్ష్మీనా రాయణ బ్రాహ్మణ సంఘ నిరసన కార్యక్రమానికి సంఘీభావం తెలుపుతూ మాట్లాడుతూ.. బీసీ సీ గ్రూపుకు చెందిన వ్యక్తి తుంగతుర్తి ఎమ్మెల్యే సామెల్ ఎస్సీ సర్టిఫికెట్ తో ఎమ్మెల్యేగా గెలుపొందారని మొట్టమొదట ఆయన రాజీనామా చేయాలని తాము డిమాండ్ చేస్తున్నామని అన్నారు దీనివల్ల దళిత జాతికి నష్టం జరుగుతుందని పేర్కొన్నారు. వేదాల అర్థం తెలుసుకొని మాట్లాడాలని మందుల సామెల్ పై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ సంఘ అధ్యక్షులు మోతే ఉమాకాంత్ శర్మ, నాయకులు సిరిసిల్ల రాజేందర్ శర్మ, సురేష్ శర్మ, సంగనభట్ల గుండయ్య శర్మ, మేడిపల్లి శ్రీనివాస్ శర్మ, నేరెళ్ల శ్రీనివాస్ చారి, మెట్ట కిరణ్ భాస్కర్ శర్మ, కొత్తపల్లి శ్రీనివాస్ శర్మ, గుండి శ్రీనివాస్ శర్మ, కొత్తపెల్లి రాజశేఖర్, రుద్రాంగి రాఘవేందర్ పాల్గొన్నారు.

# నల్లమల్ల అడవిలో కార్చిచ్చు వన్య ప్రాణుల విలవిల



**వాస్తవ తెలంగాణ:** నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (మార్చి 14): నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండలం టైగర్ రిజర్వ్ ఫారెస్ట్ పరిధిలో వరుసగా సంభవిస్తున్న అగ్ని ప్రమాదాలు ఆటవిశాఖ సంపదకు శాపంగా మారాయి. గురువారం రాత్రి మన్ననూరు, దోమలపెంట రేంజ్ పరిధిలో సుమారు 9 కిలోమీటర్ల మేర అటవీ ప్రాంతంలో మంటలు వ్యాపించాయి.దాదాపు 30 ఎకరాలు భూమి కాలి బూడిదయింది.పక్షులు, పాములు, కీటకాలు, వన్యప్రాణులు, కోల్పోవడమే కాకుండా అరుదైన ఔషధ మొక్కలు అగ్నికి ఆవుతయ్యాయి. అగ్ని కిలాలను ఆర్పేందుకు ఆటవిశాఖ తమవంతు ప్రయత్నం చేస్తున్నారు.

# విద్యార్థుల కోసం ఆర్టీసీ ఎస్ఎస్సి హెల్ప్ డెస్క్.




**వాస్తవ తెలంగాణ:** నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (మార్చి 14): పదవ తరగతి పరీక్షలు ప్రారంభమైన సందర్భంగా జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ లో పదవ తరగతి విద్యార్థుల సౌకర్యం కోసం డిపో మేనేజర్ యాదయ్య ఆదేశాల మేరకు ఆర్టీసీ సిబ్బంది శనివారం ఎస్ఎస్సి హెల్ప్ డిస్క్ ఏర్పాటు చేశారు. పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు బస్సుల వేళలు, రోడ్ల మ్యాప్ గురించి సమాచారం తెలుసుకోవచ్చని అధికారుల శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎండల తీవ్రత దృశ్య ప్రయాణికులు విద్యార్థులు ఎదుర్కొనే పరిస్థితులను ఇక్కడ తెలియజేయవచ్చునని, ఈ సేవలను ప్రయాణికులు అందరూ వినియోగించుకోవాలని డిపో మేనేజర్ కోరారు.

# ఉపాధి హామీ పనుల ప్రణాళిక ప్రక్రియను వేగవంతం చేయండి

## ఎంపీడీవో ఏపీవో నిరంతరం పనులను పర్యవేక్షించాలి ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ



**వాస్తవ తెలంగాణ:** నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (మార్చి 14): ఉపాధి హామీ పనుల ప్రణాళిక ప్రక్రియను వేగవంతం చేయాలని పనులను ఎంపీడీవో , ఏపీఓ నిరంతరం పనులను పర్యవేక్షణ చేయాలని టిపిసిసి ఉ పాధ్యక్షులు డిసిసి అధ్యక్షులు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అధికారులకు సూచించారు. అచ్చంపేట నియోజకవర్గంలింగాల, బల్మూరు



మండలాలకు చెందిన ఎంపీడీవోలు, ఏపీవో ఉపాధి హామీ సిబ్బందితో ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూ వేసవికాలంలో ఉపాధి హామీ పనులపై ఎమ్మెల్యే సమీక్ష సమావేశం వేసవికాలంలో చేపట్టాల్సిన ఉపాధి హామీ పనుల పురోగతిపై ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ఉపాధి హామీ పనులు వేగవంతంగా చేపట్టి గ్రామీణ ప్రాంతాల ప్రజలకు ఎక్కువగా ఉపాధి కల్పించాలని అధికారులను ఆదేశించారు.

# ఆయాల వేతనాలు ఇవ్వని అధికారులపైన కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్..



**వాస్తవ తెలంగాణ:** మెట్ పల్లి పట్టణ ప్రతినిధి మార్చ్ 14టేకుమల్ల సమ్మయ్య ఎఐటియుసి రాష్ట్ర కార్యదర్శి. మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ మెట్టుపల్లి ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని 300 మంది ఆయాల వేతనాలు జూలై 2024 . ఒక నెల వేతనం వారి బ్యాంక్ అకౌంట్లో వేయకుండా నిర్లక్ష్యం చేసిన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం. ఆయాల వేతనాలు ఇవ్వాలని ఎందుకు నిలిపివేశారు అని అనేకసార్లు సిడిపిఓ , డిడబ్ల్యుఓను అడిగినా కూడా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తూ కావాలనే ఆయాల వేతనాలు ఆపడం ఎంతవరకు సమంజసం అని దీనిపైన పూర్తి విచారణ చేయాలని దీనికి బాధ్యులైన అధికారుల పైన శాఖ పరమైన చర్యలు తీసుకోనీ భవిష్యత్తులో ఇలాంటివి పునరావతం జరగకుండా చూడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకొని ఈ బడ్జెట్ లో ఆయాల వేతనాలు ఇప్పించే విధంగా చర్యలు తీసుకొని ఆయాల వేతనాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాం.. ...

# నాగన్ పల్లి లో విద్యుత్ సబ్ స్టేషన్ ఏర్పాటుకు పనులు ప్రారంభం



**వాస్తవ తెలంగాణ:** నారాయణాఖేడ్ నియోజకవర్గ ప్రతినిధి మార్చ్ 14 సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గ పరిధిలోని కంగ్టి మండలం నాగన్ పల్లి గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న విద్యుత్ సబ్స్టేషన్ పనుల ప్రారంభోత్సవానికి స్థలాన్ని చదును చేసే పనులు శనివారం ప్రారంభించారు. నాగన్ పల్లి గ్రామ శివారులో ప్రభుత్వ భూమిలో 30 గుంటల స్థలాన్ని విద్యుత్ సబ్స్టేషన్ కు కేటాయించారు. ఈ క్రమంలో స్థలాన్ని జెసిబి తో గ్రామస్తులు, విద్యుత్ అధికారులు చదును చేయిస్తున్నారు .ఈ సబ్ స్టేషన్ నిర్మాణంతో పొట్పల్లి, గాజులపాడు, గరిడగామా చుక్కల్ తీర్థ్, చీమల్పాడు, తండాలకు, గ్రామాల్లో మెరుగైన విద్యుత్ సరఫరా అందుతుందని స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కార్యక్రమంలో సర్పంచ్ గంగారాం పాటిల్, ఉప సర్పంచ్ శివాజీ రావు పాటిల్, నాయకులు పోగుల సుధాకర్ రెడ్డి, బాబుపాటిల్, సిద్ధారెడ్డి, మారుతి, దత్తు పాటిల్, నర్సిగొండ, ఉమాకాంత్, చాంద్ పాషా, సిద్దయ్య స్వామి, నాందేవ్ పాటిల్, దామోజీ పాటిల్, యూసుఫ్,జ్ఞానేశ్వర్, లైన్మెన్ రవి, మహమ్మద్ గ్రామస్తులు, విద్యుత్ అధికారులు ఉన్నారు.

# జిల్లాలో మూడు కేజీబీవీల ఎంపిక

## ఇండియా ఆధ్వర్యంలో జెయి నెట్ లా సెట్ ప్రవేశ పరీక్షలకు శిక్షణ జిల్లాలో కేజీబీవీ పాఠశాల ఎంపిక






**వాస్తవ తెలంగాణ:** నాగర్ కర్నూలు జిల్లా ప్రతినిధి (మార్చి 14): జిల్లాలో యంగ్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఎక్సలెన్సీ యెల్లో ఇ పేద విద్యార్థులకు జేఈఈ నీట్ తదితర ప్రవేశ పరీక్షలకు జిల్లాలోని కేజీబీవీ మూడు పాఠశాలల్లో ప్రత్యేక శిక్షణ ఉంటుందని ప్రవేశపరీక్ష ద్వారా ఎంపిక ఎంపిక జరుగుతుందని, ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాల విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు జాతీయ స్థాయి పోటీ పరీక్షల్లో రాణించే అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాల్లో (కేజీబీవీ) ''ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఎక్సలెన్స్'' కార్యక్రమాన్ని అమలు చేయనుంది. వచ్చే విద్యా సంవత్సరం నుంచి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. జిల్లాలో ప్రస్తుతం మొత్తం 20 కేజీబీవీలు ఉన్నాయి. ఈ విద్యాలయాల్లో 6వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు విద్యాబోధన జరుగుతో ందని. ఎంపీసీ, బైపీసీ, సీఈసీ, వంటి కోర్సులు అందుబాటులో ఉండగా, సుమారు 6262 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. వీరిలో ఎక్కువ మంది గ్రామీణ ప్రాంతాలకు చెందిన ఆర్థికంగా బలహీన వర్గాల విద్యార్థులే. కార్పొరేట్ మరియు ప్రైవేట్ విద్యాసంస్థల్లో లభించే స్థాయి బోధనను ఈ విద్యార్థులకు అందించాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని ప్రవేశపెడుతోంది. ఈ నేపథ్యంలో బిజినపల్లి కేజీబీవీలో సిఎల్ఏటి, వెల్దండ కేజీబీవీలో నీట్, నాగర్ కర్నూల్ కేజీబీవీలో ఐఐటి/జేఈఈ శిక్షణ కోర్సులతో నాగర్ కర్నూల్ జిల్లాలో మూడు కేజీబీవీలను ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఎక్సలెన్స్ (ఇఓయి)గా ఎంపిక చేశారు. ఈ కేంద్రాల్లో విద్యార్థులకు ఇంటర్మీడియట్ చదువుతో పాటు జాతీయ స్థాయి ప్రవేశ పరీక్షలకు సంబంధించి నిపుణుల ద్వారా ప్రత్యేక శిక్షణ అందించనున్నారు. జేఈఈ, నీట్, ఎప్సెట్, లాసెట్, అగ్రికల్చర్, సీఏ వంటి కోర్సులకు సంబంధించి విద్యార్థులను సిద్ధం చేయనున్నారు. ఎంపికైన కేజీబీవీల్లో ప్రత్యేకంగా కోర్సుల వారీగా శిక్షణ అందించనున్నారు. ఒక కేజీబీవీలో ఐఐటీ, జేఈఈ పరీక్షలకు సంబంధించి శిక్షణ ఇవ్వగా, మరో కేజీబీవీలో నీట్, ఎప్సెట్, అగ్రికల్చర్ వంటి ప్రవేశ పరీక్షలకు శిక్షణ ఉంటుంది. మరో కేజీబీవీలో కామన్ లా ఎంట్రెన్స్ టెస్ట్ (లాసెట్)కు సంబంధించి శిక్షణ అందించనున్నారు. దీనివల్ల విద్యార్థులు తమకు ఆసక్తి ఉన్న కోర్సుల్లో ముందుకు వెళ్లేందుకు మరింతగా మార్గం సుగమం అవుతుంది.ఈ కేంద్రాల్లో విద్యార్థులకు అవసరమైన గ్రంథాలయ సదుపాయం, స్టడీ మెటీరియల్, డిజిటల్ లెర్నింగ్ సౌకర్యాలు, ఎన్సీసీ, ఇతర మౌలిక వసతులను ఏర్పాటు చేయనున్నారు. ప్రభుత్వం ప్రత్యేక నిధులను కేటాయించి, ఆయా విషయాల్లో అనుభవం ఉన్న విషయ పరిజ్ఞానం ఉన్న నిపుణులను నియమించి బోధన అందించనుంది. విద్యార్థులు పూర్తి స్థాయిలో పోటీ పరీక్షలకు సిద్ధమయ్యేలా ప్రత్యేక అకడమిక్ ప్రణాళికను అమలు చేయనున్నారు. ఈ కార్యక్రమం కింద ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సర ప్రవేశాలకు రాత పరీక్ష ద్వారా విద్యార్థులను ఎంపిక చేయనున్నారు. పదో తరగతి పరీక్షలు పూర్తి చేసిన విద్యార్థులు ఈ ప్రవేశ పరీక్షకు అర్హులు. ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులను స్వీకరించనున్నారు. దరఖాస్తుల స్వీకరణ మార్చి 16 నుండి ప్రారంభమై ఏప్రిల్ 15 వరకు కొనసాగుతుంది. అనంతరం మే 5న ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నారు. రాత పరీక్షలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఎంపిక చేసి ఆయా సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ కేంద్రాల్లో ప్రవేశం కల్పించనున్నారు. ఎంపికైన విద్యార్థులకు ఇంటర్మీడియట్ విద్యతో పాటు జాతీయ స్థాయి పోటీ పరీక్షలకు అవసరమైన శిక్షణను సమగ్రంగా అందించనున్నారు. విద్యార్థులు మహబూబ్ నగర్, హైదరాబాద్ ప్రాంతాలకు వెళ్లకుండా నాగర్ కర్నూల్ జిల్లాలోనే నాణ్యమైన కోచింగ్ పొందే అవకాశం కల్పించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశం. ఈ అవకాశాన్ని అర్హులైన విద్యార్థులు సద్వినియోగం చేసుకుని ఉన్నత విద్యలో మంచి స్థాయికి చేరుకోవాలని అధికారులు సూచించారు. **రాత పరీక్ష ద్వారా ఎంపిక** ప్రభుత్వం జిల్లాలోని మూడు కేజీబీవీలను (యంగ్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఎక్సలెన్స్)ఎంపిక చేసింది. వీటి లో జేఈఈ, నీట్, లా సెట్ తదితర ప్రవేశ పరీక్షలకు గాను విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ ఉంటుంది. రాత పరీక్షల ద్వారా విద్యార్థు లను ఎంపిక చేయడం జరుగుతుంది. పదో తరగతి పరీక్షలు రాసే విద్యార్థులు ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని.ఇ. శోభారాణి కేజీబీవీల పర్యవేక్షణ అధికారిని, నాగర్ కర్నూల్ జిల్లా వారు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

# అమ్రాబాద్ అడవుల్లో చెంచు పెంటల్లో చెంచుల ఆర్థిక పరిస్థితులపై రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా ఆరా

**వాస్తవ తెలంగాణ:** నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (మార్చి 14): నాగర్‌కర్నూల్ జిల్లా నల్లమల అడవుల్లో జీవిస్తున్న చెంచు గిరిజనుల జీవన విధానం, ఆర్థిక స్థితిగతులపై రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా అధికారులతో సమగ్రంగా చర్చించారు.శనివారం కుటుంబ సమేతంగా శ్రీశైలం దేవస్థానంలో భ్రమరాంబ మల్లికార్జున స్వామి అమ్మవార్లను దర్శించుకున్న అనంతరం హైదరాబాద్‌కు తిరుగు ప్రయాణంలో భాగంగా ఆయన నాగర్‌కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలం మున్ననూరులోని తెలంగాణ టూరిజం మృగవాణి గెస్ట్ హౌస్‌లో కాసేపు విరామం తీసుకున్నారు. ఈ సందర్భంగా నల్లమల్ల అడవుల్లోని వివిధ చెంచు పెంటల్లో జీవిస్తున్న గిరిజనుల జీవన విధానం, ఆర్థిక పరిస్థితులు, వారి సంస్కృతి గురించి స్థానిక అధికారులను గవర్నర్ అడిగి తెలుసుకున్నారు. గవర్నర్ దత్తత తీసుకున్న చెంచు పెంటల్లో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, ముఖ్యంగా సోలార్ విద్యుత్, త్రాగునీటి సదుపాయాలు, నిధుల వినియోగం, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో కొనసాగుతున్న సంక్షేమ పథకాల వివరాలు తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ,రాష్ట్ర గవర్నర్‌కు వివరించారు.అదేవిధంగా అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ ఫారెస్ట్ పరిధిలో ఉన్న అపారమైన సహజ వనరులు, జలపాతాలు, వన్యమృగ సంపద, శైవ క్షేత్రాలు, చారిత్రక కట్టడాలు, ఎకో టూరిజం అభివృద్ధికి ఉన్న అవకాశాలపై కూడా అధికారులు గవర్నర్‌కు సమగ్ర సమాచారం అందించారు. నల్లమల్ల అడవుల్లోని వన్యప్రాణులు, అడవుల సంరక్షణకు తీసుకుంటున్న చర్యలు, జీవ వైవిధ్య పరిరక్షణ కార్యక్రమాలు, అటవీ ప్రాంతాల్లో ఎకో టూరిజం అభివృద్ధి ప్రణాళికలపై కూడా జిల్లా అటవీ శాఖ అధికారులు గవర్నర్‌కు వివరించారు. అదే విధంగా నాగర్ కర్నూల్ జిల్లాలో కొనసాగుతున్న వివిధ అభివృద్ధి పనులు, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజా పాలన ప్రగతి 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక వివరాలను జిల్లా కలెక్టర్ గవర్నర్‌కు తెలియజేశారు.ఈ సందర్భంగా నల్లమల్ల అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ అడవుల్లో సంచరిస్తున్న పెద్దపులి ఛాయాచిత్రాం రూపొందించిన ప్రత్యేక జ్ఞాపికను జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా కు అందజేశారు.నల్లమల్ల అరణ్య ప్రాంతంలోని సహజ సౌందర్యం, వన్యప్రాణి సంపదను ప్రతిబింబించేలా ఈ ఛాయాచిత్రం ఉండటంతో గవర్నర్ ప్రత్యేకంగా కలెక్టర్ ను అభినందించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్, జిల్లా అటవీ శాఖ అధికారి రేవంత్ చంద్ర, అచ్చం పేట ఆర్డీవో యాదగిరి, తహసీల్దార్ తదితర పాల్గొన్నారు.



# మెట్పల్లిలో ఘనంగా జనసేన ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**వాస్తవ తెలంగాణ:**, జగిత్యాల ప్రతినిధి, మార్చి 14 : జనసేన 13,వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మెట్ పల్లి పట్టణ జనసేన పార్టీ అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చెన్నకేశవ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, అంబేద్కర్ విగ్రహానికి, వివేకానంద విగ్రహానికి,పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బిస్కెట్లలను పంపిణీ చేయగా, రాధ్య బ్లడ్ బ్యాంక్ లో రక్తదాన శిబిరం నిర్వహించగా, జనసేన సైనికులు,పవన్ కళ్యాణ్ అభిమానులు సుమారు 60 మంది స్వచ్ఛందగా రక్తదానం చేశారు. అనంతరం అయ్యప్ప గుడి ఆవరణలో చలివేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం రోడ్డు పైన ఉండే నిరుపేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జనసేన నాయకులు మాట్లాడుతూ.. పవన్ కళ్యాణ్ ఆశయాలను ముందు తీసుకెళ్తామని, రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో జనసేన జెండా ఎగరవేస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఎలుగందుల అజయ్ కుమార్, బండి రమాదేవి, మ్యాదరపు మారుతి, అబ్బారి ఆనంద్ రాజ్ గౌడ్, కోటగిరి అరుణ్ గౌడ్, వన్నెల రాకేష్, కదరి శ్రీకాంత్, పర్రె సంతోష్, రాంప్రసాద్, యూసుఫ్ నగర్ ఉప సర్పంచ్ బసవేని రమేష్, మణి సాయి, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.



# రాశీఖన్నాకు.. లక్కీ చాన్స్!

## పవన్.. అల్లుతో రొమాన్స్



హీరోయిన్ రాశిఖన్నా. స్టార్ హీరోయిన్ కావాల్సిన క్వాలిటీస్ అన్నీ ఉన్నా ఇప్పటికీ ఆ జాబితాలో చేరలేకపోతోంది. హీరోయిన్‌గా స్టార్ అనిపించుకోవడం కోసం యుద్ధం చేస్తూనే ఉంది. తెలుగులో 'ఊహలు గుసగుసలాడే'తో పరిచయమై తొలి సినిమాతోనే హిట్‌ని సొంతం చేసుకుని ఇండస్ట్రీ వర్గాల దృష్టిని ఆకర్షించింది. 22 ఏళ్ల కెరీర్‌లో తెలుగు, తమిళ భాషల్లో కలిపి ఏడంటే ఏడె సక్సెస్‌లని సాధించింది. కానీ స్టార్ డమ్‌ని, స్టార్ హీరోల సినిమాల్లో నటించే అవకాశాల్ని సొంతం చేసుకోలేక ఇప్పటికీ రేసులో వెనకబడే ఉంది. ఇన్నాళ్లకు రాశిఖన్నా ఫేట్ మారే టైమ్ వచ్చినట్టుగా తెలుస్తోంది. తన కెరీర్‌ని ఎనలైజ్ చేసుకున్న రాశిఖన్నా తాజాగా కొత్త గేమ్ ప్లాన్‌ని రెడీ చేసుకుని అందుకు తగ్గట్టుగా సినిమాలని ఎంచుకుంటున్నట్టుగా తెలుస్తోంది. ఇప్పుడు ఉస్తాద్ భగత్‌సింగ్'లో చేస్తున్న రాశి తన గేమ్ ప్లాన్‌ని మార్చుకున్నట్టుగా తెలుస్తోంది. పవర్‌స్టార్ పవన్ కల్యాణ్ నటిస్తున్న 'ఉస్తాద్ గబ్బర్ సింగ్ మార్చి 19న భారీ స్థాయిలో రిలీజ్ అవుతున్న విషయం తెలిసిందే. ఇందులో శ్రీలీలతో కలిసి రాశిఖన్నా నటించింది. ఈ మూవీతో మంచి బ్రేక్ లభిస్తుందని భావిస్తున్న రాశీ ప్రస్తుతం బన్నీ నటిస్తున్న భారీ పాన్ ఇండియా మూవీని టార్గెట్‌గా పెట్టుకుని ప్రయత్నాలు ముమ్మరం చేస్తోంది. మైత్రీ మూవీ మేకర్స్ అత్యంత ప్రతిష్టాత్మకంగా భారీ స్థాయిలో నిర్మించనున్న ఈ మూవీలో నటించడం కోసం రాశిఖన్నా ఇటీవలే డైరెక్టర్ లోకేష్ కనగరాజ్‌ని కలిసిందట. ఇందులోని ఓ ముఖ్యమైన రోల్ కోసం రాశిఖన్నాని అనుకుంటున్నారట. తాజాగా కలిసిన రాశిఖన్నా దర్శకుడు లోకేష్ కనగరాజ్‌తో ఈ ప్రాజెక్ట్ గురించి చర్చించినట్టుగా ఇండస్ట్రీ వర్గాల్లో వినిపిస్తోంది. త్వరలో దీనికి సంబంధించిన అధికారిక ప్రకటన రానుందని తెలిసింది. అదే జరిగితే రాశిఖన్నా కెరీర్ బిగ్ టర్న్ తీసుకున్నట్టే.

# ఒరు ఆధార్ లవ్!

## కవ్విస్తున్న ప్రియా ప్రకాష్

ఒకే ఒక్క కన్ను గీటుతో వరల్డ్ ఫేమస్ అయింది ప్రియా ప్రకాష్ వారియర్. ఒరు ఆధార్ లవ్ విడుదలై చాలా ఏళ్లు గడిచినా ఇంకా ప్రియా కన్ను గీటుడు యువతను కవ్విస్తూనే ఉంది. ప్రియా ప్రస్తుతం హిందీ, తమిళం, మలయాళం, తెలుగు చిత్రాలలో నటిస్తోంది. తాజాగా ప్రియా వెకేషన్ కి సంబంధించిన ఫోటోషూట్ ఇంటర్నెట్ లో వైరల్ గా మారింది. ప్రియా ఒక అందమైన రిసార్ట్ లో ఫుల్ గా చిల్ అవుతూ కనిపించింది. అక్కడ సింపుల్ లుక్ లో కనిపించిన ప్రియా రకరకాల భంగిమలతో రెచ్చిపోయింది. ప్రియా ఈ లుక్ లో ఎంతో అందంగా కనిపిస్తోంది. ప్రస్తుతం ఈ ఫోటోగ్రాఫ్స్ అంతర్జాలంలో వైరల్‌గా మారుతున్నాయి.



# శేఖర్ కమ్ములకు నో..సూర్య డైరెక్టర్‌కు యస్!

సినిమా ఇండస్ట్రీలో ఎప్పుడు ఎలాంటి మలుపులు చోటు చేసుకుంటాయో చెప్పడం కష్టం. ఒకరు చేయాల్సిన ప్రాజెక్ట్ మరొకరి చేతుల్లోకి వెళ్లిపోవడం ఇక్కడ కామన్. అలాగే ఓ హీరో చేయాల్సిన సినిమా మరో హీరోకు వెళుతూ ఉంటుంది. అలాగే ఓ డైరెక్టర్‌తో చేయాల్సిన హీరో మరో డైరెక్టర్‌కు మారడం కూడా ఇక్కడ కామనే. తాజాగా ఇలాంటి సంఘటనే జరిగిందని తెలుస్తోంది. గత కొంత కాలంగా సెన్సిబుల్ డైరెక్టర్‌గా పేరు తెచ్చుకున్న శేఖర్ కమ్ముల గత ఏడాది ధనుష్ కథానాయకుడిగా –కుబేర– మూవీని రూపొందించిన విషయం తెలిసిందే. ఆశించిన స్థాయిలో వసూళ్లని రాబట్టలేకపోయినా విమర్శకుల ప్రశంసల్ని మాత్రం సొంతం చేసుకుని దర్శకుడిగా శేఖర్ కమ్ములకు మంచి పేరు తెచ్చి పెట్టింది. ఇందులో కింగ్ నాగార్జున కీలక పాత్రలో నటించిన విషయం తెలిసిందే. ఈ మూవీకి ముందు నుంచి శేఖర్ కమ్ముల నేచురల్ స్టార్ నానితో సినిమా చేయాలని ఓ స్క్రిప్ట్‌పై చాలా రోజులుగా వర్క్ చేస్తున్నారు. అయితే స్క్రిప్ట్ విన్న నాని అందులో మార్పులు చెప్పాడట. ఆ మార్పులు చేసి మళ్లీ కొత్త వెర్షన్ వినిపించినా అది నానికి నచ్చలేదని తెలిసింది. దీంతో శేఖర్ కమ్ముల ఇప్పుడు తన మార్క్ యూత్ ఫుల్ డ్రామాని చేయాలని యంగ్ హీరోలని ఫైనల్ చేసుకునే పనిలో పడ్డారట. శేఖర్ కమ్ముల ప్రాజెక్ట్ కుదరకపోవడంతో ఆ స్థానంలో నాని క్రేజీ డైరెక్టర్ వెంకీ అట్లూరితో చేయాలని నిర్ణయించుకున్నట్టుగా వార్తలు వినిపిస్తున్నాయి. నాని ప్రస్తుతం శ్రీకాంత్ ఓదెల డైరెక్ట్ చేస్తున్న –ది ప్యారడైజ్–లో నటిస్తున్నాడు. దీనికి సంబంధించిన షూటింగ్ ప్రస్తుతం హైదరాబాద్‌లో ప్రత్యేకంగా వేసిన సెట్‌లో జరుగుతోంది. దీని తరువాత సుజీత్ దర్శకత్వంలో –బ్లడీ రోమియో– చేస్తున్నాడు. దీనికి సంబంధించిన షూటింగ్ త్వరలోనే ప్రారంభం కానుంది. ఈ ప్రాజెక్ట్ తరువాతే వెంకీ అట్లూరి ప్రాజెక్ట్ పట్టాలెక్కుతుందని ఇన్ సైడ్ టాక్. వరుస విజయాలతో దూసుకుపోతున్న యంగ్ అండ్ టాలెంటెడ్ డైరెక్టర్ వెంకీ అట్లూరి ప్రస్తుతం సూర్య హీరోగా –విశ్వనాథ్ అండ్ సన్స్– మూవీ చేస్తున్నాడు. సార్, లక్కీ భాస్కర్ వంటి సినిమాలతో దర్శకుడిగా మంచి పేరు తెచ్చుకున్న వెంకీ అట్లూరి –విశ్వనాథ్ అండ్ సన్స్– తరువాత నానితో ఓ డిఫరెంట్ మూవీని ప్లాన్ చేసినట్టుగా తెలుస్తోంది. స్టార్ నాని బాడీ లాంగ్వేజ్‌కి తగ్గ పవర్‌ఫుల్ స్టోరీని సిద్ధం చేశారట. ఇటీవలే విన్న నానిఈ ప్రాజెక్ట్‌కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చేశారని, ఈ క్రేజీ ప్రాజెక్ట్‌ని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై సూర్యదేవర నాగవంశీనే నిర్మించనున్నారని ఇన్ సైడ్ టాక్. త్వరలోనే దీనికి సంబంధించిన అధికారిక ప్రకటన వచ్చే అవకాశం ఉందని తెలిసింది.

# 'ఇచ్చిపడేసే గోత్రం.. ఇరగదీసే నక్షత్రం'.. ఉస్తాద్ ట్రైలర్ ఎలా ఉంది?



ఉస్తాద్ భగత్ సింగ్.. కొన్నిరోజులుగా ఆ సినిమా కోసం ఎక్కడ చూసినా చర్చ నడుస్తోంది. పవన్ కళ్యాణ్ హీరోగా హరీష్ శంకర్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఆ మూవీ ఉగాది కానుకగా మార్చి 19న ప్రేక్షకుల ముందుకు రానుంది. గతంలో వీరిద్దరి కాంబోలో వచ్చిన గబ్బర్ సింగ్ మంచి విజయం సాధించడంతో.. ఉస్తాద్ పై భారీ అంచనాలు నెలకొన్నాయి. తాజాగా విడుదలైన ట్రైలర్ వాటిని మరింత పెంచుతోంది. సుమారు 2 నిమిషాల 7 సెకన్ల నిడివితో వచ్చిన ట్రైలర్ పూర్తిగా పవన్ క్యారెక్టర్ ఎలివేషన్ పై దృష్టి పెట్టినట్టుగా కనిపిస్తోంది. "వాడు నీకు భయపడలేదా?.. అసలు ఎవడికీ భయపడలేదా?" అనే డైలాగ్ తో ట్రైలర్ ప్రారంభమవుతుంది. ఆ తర్వాత పోలీస్ ఆఫీసర్ గా పవన్ మాస్ ఎంట్రీ, ఆయన బాడీ లాంగ్వేజ్, స్టైల్ అభిమానులకు గూస్ బంప్స్ ఇచ్చేలా ఉన్నాయి.సినిమాలో పవన్.. భగత్ సింగ్ అనే పోలీస్ అధికారిగా కనిపించనున్నారు. ట్రైలర్ లో ఆయన విలన్లను ఎదుర్కొనే యాక్షన్ సన్నివేశాలతో పాటు కామెడీ టచ్ కూడా ఉంది. "తెలుగు భాషలో నాకు నచ్చని ఒక్క పదం డ్యాన్స్" అంటూ చెప్పే డైలాగ్ ఆకట్టుకుంటుంది. "వయలెన్స్ అంటే మీనింగ్ తెలియకపోవడం మీ అందరికీ ఫ్యాషన్ అయిపోయింది.. చూపిస్తా అర్థం, భావం, అవసరం అన్నీ చూపిస్తా" అనే పవర్ ఫుల్ డైలాగ్ మెయిన్ హైలైట్‌గా నిలిచింది. "సంతోషంగా ఉండటం అంటే మన జీవితాన్ని మనం లైక్ చేసుకోవడం.. ఎవడెవడో లైకులు కొట్టడం కాదు" వంటి డైలాగ్స్ హరీష్ శంకర్ మార్క్ మాస్ స్టైల్ ను గుర్తు చేస్తున్నాయి. "ఈ దేశపు మగవాళ్లు బొట్టు పెడితే ఎలా ఉంటుందో చూస్తావా" అనే డైలాగ్ అభిమానులను ఆకట్టుకునేలా ఉంది. సినిమాలో హీరోయిన్లుగా శ్రీలీల, రాశీ ఖన్నా యాక్ట్ చేస్తుండగా.. ట్రైలర్ లో ఇద్దరికీ చోటు ఇచ్చారు మేకర్స్."ఆయన కంబ్యాక్ ఇచ్చిన ప్రతిసారి మ్యాజిక్ జరుగుతుంది" అంటూ శ్రీలీల చెప్పే డైలాగ్ ద్వారా హీరో పాత్రకు ఎలివేషన్ ఇచ్చారు. రాశి ఖన్నా పాత్రను ట్రైలర్ లో తక్కువగా చూపించినా కథలో ఆమెకు ప్రాధాన్యం ఉండొచ్చని తెలుస్తోంది. ఏదేమైనా ట్రైలర్ మొత్తం మాస్ యాక్షన్ సన్నివేశాలతో నిండి ఉంది. పోలీస్ పాత్రలో పవన్ ఫైట్స్, స్టైలిష్ ఎంట్రీ షాట్స్ అభిమానులను ఆకట్టుకునేలా ఉన్నాయి. చివర్లో వచ్చే "ఇచ్చిపడేసే గోత్రం.. ఇరగదీసే నక్షత్రం.. ఈసారి పర్ఫార్మెన్స్ బద్దలవుతుంది" డైలాగ్ ట్రైలర్ కు మరింత హైప్ తీసుకొచ్చింది. సినిమాలో విలన్ గా పార్తీబన్ కనిపించనుండగా, ఇతర కీలక పాత్రల్లో రావు రమేష్, ప్రభాస్ శ్రీను తదితరులు నటిస్తున్నారు. సంగీతాన్ని దేవిశ్రీప్రసాద్ అందించగా, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ తమన్ సమకూర్చారు. ట్రైలర్ లో వినిపించిన బీజీఎం మాస్ ఫీల్ ను మరింత పెంచింది. భారీ బడ్జెట్ తో మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఉస్తాద్ భగత్ సింగ్.. కంప్లీట్ కమర్షియల్ మాస్ ఎంటర్టైనర్ గా రూపొందినట్టు ట్రైలర్ ద్వారా తెలుస్తోంది. మరి సినిమా ఎలాంటి హిట్ అవుతుందో వేచి చూడాలి.

Editor, printer, published Owned by CHINTHALA RAMAKRISHNA Gummadidala (M&V) SANGAREDDY DIST TELANGANA State 502313 ph 8499902850/RNI NO:TELTEL/2022/81794